# మా సేవలను ఉపయోగించడం ద్వారా, మీ సమాచారాన్ని అందించడానికి మీరు మమ్మల్ని విశ్వసిస్తున్నారు. ఇది ఒక పెద్ద బాధ్యత అని మేం అర్థం చేసుకున్నాం. మరియు మీ సమాచారాన్ని రక్షించడానికి మరియు మీకు నియంత్రణను అందించడానికి మేం తీవ్రంగా శ్రమిస్తున్నాం..

మేం ఏ సమాచారాన్ని సేకరిస్తాం, ఎందుకు సేకరిస్తాం మరియు మీరు మీ సమాచారాన్ని ఎలా అప్డేట్ చేయవచ్చు, నిర్వహించవచ్చు, ఎగుమతి చేయవచ్చు మరియు తొలగించవచ్చు అనేవి అర్థం చేసుకోవడంలో మీకు సహాయపడేవిధంగా ఈ గోప్యతా విధానం రూపొందించబడింది.

అమల్లోనికి వచ్చే తేదీ 25 మే, 2018

ఆర్కైవ్ చేసిన వెర్షన్‌లు

---

మిలియన్ల కొద్దీ వ్యక్తులు ప్రతిరోజూ ప్రపంచాన్ని కొత్త మార్గాల్లో అన్వేషించడం మరియు ఇంటరాక్ట్ అవ్వడానికి మేం అనేక రకాల సేవలను రూపొందిస్తున్నాం.. మా సేవలలో కొన్ని:

- Google యాప్లు, సైట్లు మరియు శోధన, YouTube మరియు Google Home వంటి పరికరాలు
- Chrome బ్రౌజర్ మరియు Android ఆపరేటింగ్ సిస్టమ్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు
- ప్రకటనలు మరియు పొందుపరచబడిన Google మ్యాప్స్ వంటి తృతీయపక్ష యాప్లు మరియు సైట్లతో ఏకీకృతం చేయబడిన ఉత్పత్తులు

మీ గోప్యతను నిర్వహించడం కోసం మీరు అనేక రకాలుగా మా సేవలను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, మీరు ఇమెయిల్లు మరియు ఫోటోల వంటి కంటెంట్ని సృష్టించడం మరియు నిర్వహించడం లేదా మరింత సంబంధితమైన శోధన ఫలితాలను చూడటం కోసం మీరు Google ఖాతా కోసం సైన్ అప్ చేయవచ్చు. అలాగే, మీరు సైన్ అవుట్ చేసినప్పుడు లేదా అసలు ఖాతాని సృష్టించకుండానే అనేక Google సేవలను ఉపయోగించవచ్చు, అంటే Googleలో వెతకడం లేదా YouTube వీడియోలను చూడటం వంటివి. మీరు Chromeని అజ్ఞాత మోడ్లో ఉపయోగించడం ద్వారా వెబ్ని ప్రైవేట్గా కూడా బ్రౌజ్ చేయవచ్చు. మా సేవల అంతటా, మేం ఏ సమాచారాన్ని సేకరించాలి మరియు మీ సమాచారాన్ని ఎలా ఉపయోగించాలి అన్నవి నియంత్రించడం కోసం మీ గోప్యతా సెట్టింగ్లను మీరు సర్దుబాటు చేయవచ్చు.

విషయాలను వీలైనంత స్పష్టంగా వివరించడం కోసం, మేం కీలక పదాలు కోసం ఉదాహరణలు, వివరణాత్మక వీడియోలు మరియు నిర్వచనాలను జోడించాం. ఈ గోప్యతా విధానం గురించి మీకు ఏవైనా ప్రశ్నలు ఉంటే, మీరు మమ్మల్ని సంప్రదించండి.

---

# మీరు మా సేవలను ఉపయోగించినప్పుడు మేం ఏ రకాల సమాచారాన్ని సేకరిస్తామో మీరు అర్థం చేసుకోవాలని మేం కోరుకుంటున్నాం.

మా వినియోగదారులందరికీ మెరుగైన సేవలను అందించడం కోసం మేం సమాచారాన్ని సేకరిస్తాం — మీరు మాట్లాడే భాష వంటి ప్రాథమిక స్థాయి సమాచారం నుండి మీకు అత్యంత ఉపయోగకరంగా అనిపించే ప్రకటనలు, ఆన్లైన్లో మీరు అత్యంత ఎక్కువ శ్రద్ధ వహించే వ్యక్తులు లేదా మీరు ఇష్టపడగల YouTube వీడియోల వంటి సంక్లిష్టమైన సమాచారం వరకు అంచనా వేస్తాం. Google ఏ సమాచారాన్ని సేకరిస్తుంది మరియు ఆ సమాచారాన్ని ఎలా ఉపయోగిస్తుంది అన్నది మీరు మా సేవలను ఉపయోగించే మరియు మీ గోప్యతా నియంత్రణలను నిర్వహించే తీరుపై ఆధారపడి ఉంటుంది.

మీరు Google ఖాతాకు సైన్ ఇన్ చేయని సమయంలో, మీరు ఉపయోగించే బ్రౌజర్, అప్లికేషన్ లేదా పరికరంకి అనుబంధంగా ఉన్న ప్రత్యేక ఐడెంటిఫైయర్లతో మేం సేకరించే సమాచారాన్ని నిల్వ చేస్తాం. బ్రౌజింగ్ సెషన్ల అంతటా మీ భాషకు సంబంధించిన ప్రాధాన్యతలను నిర్వహించడం వంటి వాటిలో ఇది మాకు సహాయపడుతుంది.

మీరు సైన్ ఇన్ చేసిన సమయంలో, మేం మీ Google ఖాతాతో నిల్వ చేసే సమాచారాన్ని కూడా సేకరిస్తాం, దీనిని మేం వ్యక్తిగత సమాచారం అని అంటాము.

## మీరు సృష్టించే లేదా మాకు అందించే అంశాలు

మీరు Google ఖాతాని సృష్టించినప్పుడు, మీ పేరు మరియు పాస్వర్డ్ని కలిగిన వ్యక్తిగత సమాచారం మాకు అందిస్తారు. మీరు కోరుకుంటే మీ ఖాతాకు ఫోన్ నెంబర్ లేదా చెల్లింపు సమాచారం కూడా జోడించవచ్చు. మీరు Google ఖాతాతో సైన్ ఇన్ చేయకపోయినా కూడా, మాకు సమాచారాన్ని అందించవచ్చు — మా సేవల గురించి అప్డేట్లను అందుకోవడం కోసం ఇమెయిల్ చిరునామా వంటివి.

మా సేవలను ఉపయోగించి మీరు సృష్టించే, అప్లోడ్ చేసే లేదా ఇతరుల నుండి అందుకునే కంటెంట్ని కూడా మేం సేకరిస్తాం. మీరు రాసే మరియు అందుకునే ఇమెయిల్, మీరు సేవ్ చేసే ఫోటోలు మరియు వీడియోలు, మీరు సృష్టించే పత్రాలు మరియు స్ప్రెడ్షీట్లు మరియు YouTube వీడియోలలో మీరు చేసే వ్యాఖ్యల వంటివి ఇందులో ఉంటాయి.

## మీరు మా సేవలను ఉపయోగించే సమయంలో మేం సేకరించే సమాచారం

### మీ యాప్‌లు, బ్రౌజర్‌లు & పరికరాలు

Google సేవలను యాక్సెస్ చేయడానికిమీరు ఉపయోగించే యాప్లు, బ్రౌజర్లు మరియు పరికరాలు గురించి మేం సమాచారాన్ని సేకరిస్తాం, ఆటోమేటిక్ ఉత్పత్తి అప్డేట్లు మరియు మీ బ్యాటరీ శాతం తక్కువగా ఉన్నప్పుడు స్క్రీన్లో కాంతి తగ్గించడం వంటి ఫీచర్లను అందించడంలో ఇది మాకు సహాయపడుతుంది.

మేం సేకరించే సమాచారంలో విశిష్ట ఐడెంటిఫైయర్లు, బ్రౌజర్ రకం మరియు సెట్టింగ్లు, పరికర రకం మరియు సెట్టింగ్లు, ఆపరేటింగ్ సిస్టమ్, మొబైల్ నెట్వర్క్ సమాచారంతో పాటు క్యారియర్ పేరు మరియు ఫోన్ నెంబర్ మరియు అప్లికేషన్ వెర్షన్ సంఖ్య వంటివి ఉంటాయి. IP చిరునామా, క్రాష్ నివేదికలు, సిస్టమ్ కార్యకలాపం మరియు తేదీ, సమయం మరియు మీ అభ్యర్థన సిఫార్సు చేసిన URLతో పాటు మా సేవలలో మీ యాప్లు, బ్రౌజర్లు మరియు పరికరాలు చేసే ఇంటరాక్ట్కు సంబంధించిన సమాచారాన్ని కూడా మేం సేకరిస్తాం.

మీ పరికరంలోని Google సేవ మా సర్వర్లను సంప్రదించినప్పుడు మేం ఈ సమాచారాన్ని సేకరిస్తాం — ఉదాహరణకు, మీరు Play స్టోర్ నుండి యాప్ని ఇన్స్టాల్ చేసుకున్నప్పుడు లేదా ఆటోమేటిక్ అప్డేట్ల కోసం సేవ తనిఖీ చేసినప్పుడు. మీరు Google యాప్లతో Android పరికరం ఉపయోగిస్తున్నట్లయితే, మీ పరికరం మరియు కనెక్షన్కు సంబంధించిన సమాచారాన్ని మా సేవలకు అందించడం కోసం మీ పరికరం కాలానుగుణంగా Google సర్వర్లను సంప్రదిస్తుంది. మీ పరికర రకం, క్యారియర్ పేరు, క్రాష్ నివేదికలు మరియు మీరు ఇన్స్టాల్ చేసిన యాప్లు వంటివి ఈ సమాచారంలో ఉంటాయి.

## మీ కార్యకలాపం

మా సేవలలో మీ కార్యకలాపం గురించి మేం సమాచారాన్ని సేకరిస్తాం, దీనిని ఉపయోగించి మీరు ఇష్టపడగల YouTube వీడియో వంటివి మేం సిఫార్సు చేస్తాం. మేం సేకరించే కార్యకలాప సమాచారంలో ఇవి ఉండవచ్చు:

- మీరు వెతికే పదాలు
- మీరు చూసే వీడియోలు
- కంటెంట్ మరియు ప్రకటనలలో వీక్షణలు మరియు ఇంటరాక్షన్‌లు
- మీరు ఆడియో ఫీచర్‌లను ఉపయోగించినప్పుడు వాయిస్ మరియు ఆడియో సమాచారం
- కొనుగోలు కార్యకలాపం
- మీరు కమ్యూనికేట్ చేసే లేదా కంటెంట్ని పంచుకునే వ్యక్తులు
- మా సేవలను ఉపయోగించే తృతీయపక్ష సైట్లు మరియు యాప్లలో కార్యకలాపం
- మీరు మీ Google ఖాతాతో సమకాలీకరించిన Chrome బ్రౌజింగ్ చరిత్ర

మీరు కాల్లు చేయడం మరియు అందుకోవడం లేదా సందేశాలు పంపడం మరియు అందుకోవడం కోసం మా సేవలు ఉపయోగిస్తున్నట్లయితే, మేం మీ ఫోన్ నెంబర్, కాల్ చేస్తున్న నెంబర్, కాల్ అందుకుంటున్న నెంబర్, ఫార్వార్డ్ చేస్తున్న నెంబర్లు, కాల్లు మరియు సందేశాల సమయం మరియు తేదీ, కాల్ల వ్యవధి, రూటింగ్ సమాచారం మరియు కాల్ల రకాలు వంటి టెలిఫోనీ లాగ్ సమాచారాన్ని సేకరించవచ్చు.

మీరు మీ Google ఖాతాలోకి వెళ్లి, మీ ఖాతాలో సేవ్ చేయబడిన కార్యకలాప సమాచారాన్ని కనుగొనవచ్చు మరియు నిర్వహించవచ్చు.

Google ఖాతాలోకి వెళ్లడం

## మీ స్థాన సమాచారం

మీరు మా సేవలను ఉపయోగించినప్పుడు మేం మీ స్థానం గురించి సమాచారాన్ని సేకరిస్తాం, మీ వారాంతం విహారం కోసం డ్రైవింగ్ దిశలను అందించడం లేదా మీకు సమీపంలో ప్రదర్శించబడుతున్న చలన చిత్రాల షో సమయాలను తెలియజేయడం వంటి ఫీచర్లను అందించడంలో ఇది మాకు సహాయపడుతుంది.

మీ స్థానాన్ని వీటి ద్వారా గుర్తించే సమయంలో ఖచ్చితత్వం స్థాయిలు మారవచ్చు:

- GPS
- IP చిరునామా
- మీ పరికరం నుండి సెన్సార్ డేటా
- Wi-Fi యాక్సెస్ పాయింట్‌లు, సెల్ టవర్‌లు మరియు బ్లూటూత్ ప్రారంభించబడిన పరికరాలు వంటి మీ పరికరానికి సమీపంలో ఉన్న వాటి గురించి సమాచారం

మేం ఏ రకాల స్థాన డేటాని సేకరిస్తాం అన్నది మీ పరికరం మరియు ఖాతా సెట్టింగ్‌లపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు, మీరు పరికర సెట్టింగ్‌ల యాప్ని ఉపయోగించి మీ Android పరికర స్థానాన్ని ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చు. మీరు మీ ఖాతాలో మీ స్థాన సమాచారాన్ని సేవ్ చేయాలని మరియు నిర్వహించాలని కోరుకుంటే మీ స్థాన చరిత్రని కూడా ఆన్ చేయవచ్చు.

---

కొన్ని సందర్భాలలో, పబ్లిక్గా యాక్సెస్ చేయగల వనరుల నుండి కూడా Google మీ గురించి సమాచారాన్ని సేకరిస్తుంది. ఉదాహరణకు, మీ పేరు కనుక మీ స్థానిక వార్తాపత్రికలో కనిపిస్తే, Google శోధన ఇంజిన్ ఆ కథనాన్ని సూచిక చేసి, మీ పేరు కోసం వెతికిన ఇతరులకు దానిని ప్రదర్శించవచ్చు. మా వ్యాపార సేవలకు సంభావ్య కస్టమర్ల గురించి మాకు సమాచారాన్ని అందించగల మార్కెటింగ్ భాగస్వాములు మరియు దుర్వినియోగం నుండి రక్షించడం కోసం మాకు సమాచారాన్ని అందించగల భద్రతా భాగస్వాములతో పాటు విశ్వసనీయ భాగస్వాముల నుండి కూడా మేం మీ గురించి సమాచారాన్ని సేకరించవచ్చు. ప్రకటనకర్తల తరఫున ప్రకటనలు మరియు పరిశోధన సేవలను అందించడం కోసం వారు కూడా మాకు సమాచారాన్ని అందించవచ్చు.

మేం కుక్కీలు, పిక్సెల్ ట్యాగ్లు, బ్రౌజర్ వెబ్ నిల్వ వంటి స్థానిక నిల్వ లేదా అప్లికేషన్ డేటా కాష్లు, డేటాబేస్లు మరియు సర్వర్ లాగ్లతో పాటు వివిధ సాంకేతికతలను ఉపయోగించి సమాచారాన్ని సేకరిస్తాం మరియు నిల్వ చేస్తాం.

# మేం మెరుగైన సేవలను రూపొందించడం కోసం డేటాని ఉపయోగిస్తాం

మేం మా అన్ని సేవల నుండి సేకరించే సమాచారాన్ని కింది అవసరాల కోసం ఉపయోగిస్తాం:

## మా సేవలను అందించడం

ఫలితాలను అందించడం కోసం మీరు వెతికే పదాలను ప్రాసెస్ చేయడం లేదా మీ పరిచయాల నుండి గ్రహీతలను సూచించడం ద్వారా కంటెంట్ని షేర్ చేయడంలో మీకు సహాయపడటం వంటి మా సేవలను బట్వాడా చేయడం కోసం మేం మీ సమాచారాన్ని ఉపయోగిస్తాం.

## మా సేవలను నిర్వహించడం & మెరుగుపరచడం

సమస్యలను ట్రాక్ చేయడం లేదా మీరు మాకు నివేదించిన సమస్యలను పరిష్కరించడం వంటి మా సేవలు ఆశించిన విధంగా పని చేసేలా చేయడం కోసం కూడా మేం మీ సమాచారాన్ని ఉపయోగిస్తాం. అలాగే, మా సేవలలో మెరుగుదలలు చేయడం కోసం మేం మీ సమాచారాన్ని ఉపయోగిస్తాం — ఉదాహరణకు, అత్యంత తరచుగా అక్షరక్రమ దోషాలు జరుగుతున్న శోధన పదాలను తెలుసుకోవడం ద్వారా మా సేవల అంతటా స్పెల్ చెక్ ఫీచర్లను మెరుగుపరచడంలో మాకు సహాయకరంగా ఉంటుంది.

## కొత్త సేవలను అభివృద్ధి చేయడం

మేం ప్రస్తుతం ఉన్న సేవల నుండి సేకరించి సమాచారాన్ని కొత్త వాటిని అభివృద్ధి చేయడంలో ఉపయోగిస్తాం. ఉదాహరణకు, వినియోగదారులు Google మొదటి ఫోటోల యాప్ అయిన Picasaలో తమ ఫోటోలను ఎలా క్రమబద్ధం చేసారో అర్థం చేసుకోవడం ద్వారా మేం Google ఫోటోలను రూపొందించడం మరియు ప్రారంభించడంలో సహాయపడింది.

## కంటెంట్ మరియు ప్రకటనలతో వ్యక్తిగతీకరించబడిన సేవలను అందించడం

సిఫార్సులు, వ్యక్తిగతీకరించబడిన కంటెంట్ మరియు అనుకూలీకరించబడిన శోధన ఫలితాలు అందించడంతో పాటు మీ కోసం మా సేవలను అనుకూలీకరించడం కోసం మేం సేకరించిన డేటాని మేం ఉపయోగిస్తాం. ఉదాహరణకు, మీరు భద్రతా తనిఖీ ద్వారా Google ఉత్పత్తులను మీరు ఉపయోగించే పద్ధతికి అనువుగా భద్రతా చిట్కాలు అందించబడతాయి. మీరు ఇప్పటికే ఇన్స్టాల్ చేసిన యాప్లు మరియు YouTubeలో మీరు చూసిన వీడియోలు వంటి సమాచారాన్ని ఉపయోగించి Google Play మీరు ఇష్టపడగల కొన్ని కొత్త యాప్లను సూచించగలదు.

మీ సెట్టింగ్ల ఆధారంగా, మీ ఆసక్తుల ఆధారంగా మీకు మేం వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలు కూడా చూపవచ్చు. ఉదాహరణకు, మీరు “మౌంటైన్ బైక్లు” కోసం వెతికినట్లయితే, మీరు Google అందించే ప్రకటనలను చూపుతున్న సైట్ని బ్రౌజ్ చేస్తున్నప్పుడు క్రీడల సామగ్రికి సంబంధించిన ప్రకటనను చూడవచ్చు. మీ ప్రకటన సెట్టింగ్లలోకి వెళ్లి, మీకు ప్రకటనలను చూపడం కోసం మేం ఉపయోగించే సమాచారాన్ని మీరు నియంత్రించవచ్చు.

- జాతి, మతం, లైంగిక గుర్తింపు లేదా ఆరోగ్యం వంటి సున్నితమైన వర్గాలు ఆధారంగా మీకు మేం వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలను చూపము.
- మీరు మమ్మల్ని అడిగే వరకు, మీ పేరు లేదా ఇమెయిల్ వంటి మిమ్మల్ని వ్యక్తిగతంగా గుర్తించగల సమాచారాన్ని మేం ప్రకటనకర్తలకు అందించం. ఉదాహరణకు, మీరు సమీపంలోని పూల దుకాణానికి సంబంధించిన ప్రకటనను చూసి, “కాల్ చేయడానికినొక్కండి” బటన్ని ఎంచుకున్నట్లయితే, మేం మీ కాల్ని కనెక్ట్ చేస్తాం మరియు మీ ఫోన్ నంబర్ని పూల దుకాణం వారికి అందించవచ్చు.

ప్రకటన సెట్టింగ్‌లలోకి వెళ్లండి

## పనితీరుని అంచనా వేయడం

మా సేవలు ఎలా ఉపయోగించబడుతున్నాయో తెలుసుకోవడం కోసం మేం విశ్లేషణలు మరియు అంచనాల కోసం డేటాని ఉపయోగిస్తాం. ఉదాహరణకు, ఉత్పత్తి డిజైన్ని ఆప్టిమైజ్ చేయడం వంటి వాటి కోసం మా సైట్లలో మీ సందర్శనల గురించి డేటాని మేం విశ్లేషిస్తాం. అలాగే, ప్రకటనకర్తల ప్రకటన ప్రచారాలు ఎలా పని చేస్తున్నాయో అర్థం చేసుకోవడంలో వారికి సహాయపడటం కోసం మీరు ఇంటరాక్ట్ చేసే ప్రకటనల గురించి కూడా డేటాని మేం ఉపయోగిస్తాం. ఇందుకోసం మేం Google Analytics వంటి అనేక సాధనాలను ఉపయోగిస్తాం. Google Analyticsని ఉపయోగించే సైట్లను మీరు సందర్శించినప్పుడు, Google మరియు Google Analytics కస్టమర్ మా ప్రకటన సేవలను ఉపయోగించే ఇతర సైట్ల నుండి కార్యకలాపంతో ఆ సైట్ నుండి మీ కార్యకలాపం గురించి సమాచారాన్ని లింక్ చేయవచ్చు.

## మీతో కమ్యూనికేట్ చేయడం

మీతో నేరుగా ఇంటరాక్ట్ చేయడానికిమేం సేకరించే మీ ఇమెయిల్ చిరునామా వంటి సమాచారాన్ని మేం ఉపయోగిస్తాం. ఉదాహరణకు, అసాధారణ స్థానం నుండి మీ Google ఖాతాకు సైన్ ఇన్ చేయడానికి ప్రయత్నించడం వంటి అనుమానాస్పద కార్యకలాపాన్ని గుర్తించినప్పుడు మేం మీకు నోటిఫికేషన్ పంపవచ్చు. లేదంటే, మా సేవలలో రాబోయే మార్పులు లేదా మెరుగుదలల వంటి మేం మీకు తెలియజేయవచ్చు. మీరు Googleని సంప్రదించినట్లయితే, మీరు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం మేం మీ అభ్యర్థన రికార్డ్ని సేవ్ చేయవచ్చు.

## Google, మా వినియోగదారులు మరియు పబ్లిక్ని రక్షించడం

మా సేవల భద్రత మరియు విశ్వసనీయతను మెరుగుపరచడం కోసం మేం సమాచారాన్ని ఉపయోగిస్తాం. Googleకి, మా వినియోగదారులకు లేదా పబ్లిక్కు హాని కలిగించగల మోసం, దుర్వినియోగం, భద్రతా ప్రమాదాలు మరియు సాంకేతిక సమస్యలను గుర్తించడం, నివారించడం మరియు ప్రతిస్పందించడం వంటివి ఇందులో ఉంటాయి.

---

ఈ అవసరాల కోసం మీ సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి మేం వివిధ సాంకేతికతలను ఉపయోగిస్తాం. మీకు అనుకూలీకరించబడిన శోధన ఫలితాలు, వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలు లేదా మా సేవలను మీరు ఉపయోగించే పద్ధతులకు అనువుగా రూపొందించబడిన ఫీచర్లు వంటి వాటిని అందించడం కోసం మీ కంటెంట్ని విశ్లేషించడానికి మేం ఆటోమేటెడ్ సిస్టమ్లను ఉపయోగిస్తాం. మేం స్పామ్, మాల్వేర్ మరియు చట్టవిరుద్ధ కంటెంట్ వంటి దుర్వినియోగాన్ని గుర్తించడం కోసం మీ కంటెంట్ని విశ్లేషిస్తాం. డేటాలోని నమూనాలను గుర్తించడం కోసం మేం అల్గారిథమ్లు కూడా ఉపయోగిస్తాం. ఉదాహరణకు, Google అనువాదంలో మీరు అనువదించమని అభ్యర్థించే పదబంధాలలోని సాధారణ భాషా నమూనాలను గుర్తించడం ద్వారా వ్యక్తులు అన్ని భాషలలో కమ్యూనికేట్ చేయడంలో ఇది సహాయపడుతుంది.

మేం ఎగువ వివరించిన అవసరాల కోసం మా సేవలు మరియు మీ పరికరాల అంతటా మేం సేకరించే సమాచారాన్ని మిశ్రమంగా చేయవచ్చు. ఉదాహరణకు, మీరు YouTubeలో గిటార్ ప్లేయర్లకు సంబంధించిన వీడియోలను చూసినట్లయితే, మా ప్రకటన ఉత్పత్తులను ఉపయోగించే సైట్లో గిటార్ పాఠాలకు సంబంధించిన ప్రకటనను మీరు చూడవచ్చు. మీ ఖాతా సెట్టింగ్ల ఆధారంగా, Google సేవలను మరియు Google అందించే ప్రకటనలను మెరుగుపరచడం కోసం మీ వ్యక్తిగత సమాచారాన్ని ఇతర సైట్లు మరియు యాప్లలోని మీ కార్యకలాపంతో అనుబంధించవచ్చు.

ఇప్పటికే ఇతర వినియోగదారులు మీ ఇమెయిల్ చిరునామాను లేదా మిమ్మల్ని వ్యక్తిగతంగా గుర్తించగల సమాచారాన్ని కలిగి ఉన్నట్లయితే, మీ పేరు మరియు ఫోటో వంటి పబ్లిక్గా కనిపించే మీ Google ఖాతా సమాచారాన్ని మేం వారికి చూపవచ్చు. ఉదాహరణకు, ఇమెయిల్ మీ నుండి వచ్చినట్లు గుర్తించడంలో ఇది వారికి సహాయపడుతుంది.

ఈ గోప్యతా విధానంలో పేర్కొనని ఏదైనా అవసరం కోసం మీ సమాచారాన్ని ఉపయోగించడం కంటే ముందు మేం మీ సమ్మతిని కోరుతాం.

---

మీ గోప్యతా నియంత్రణలు

# మేం ఏ రకమైన సమాచారాన్ని సేకరించాలి మరియు దానిని ఎలా ఉపయోగించాలి అన్నవి నియంత్రించడానికి మీకు ఎంపికలు ఉన్నాయి

మా సేవల అంతటా మీ గోప్యతను నిర్వహించడానికి సంబంధించిన కీలక నియంత్రణలు ఈ విభాగంలో వివరించబడ్డాయి. మీరు గోప్యతా తనిఖీని కూడా సందర్శించవచ్చు, తద్వారా ముఖ్యమైన గోప్యతా సెట్టింగ్లను మీరు సమీక్షించవచ్చు మరియు సర్దుబాటు చేయవచ్చు. ఈ సాధనాలతో పాటు, మేం మా ఉత్పత్తులలో మీకు నిర్దిష్ట గోప్యతా సెట్టింగ్లను కూడా అందించవచ్చు — మా ఉత్పత్తి గోప్యతా గైడ్లో మీరు మరింత తెలుసుకోవచ్చు.

---

గోప్యతా తనిఖీలోకి వెళ్లండి

# మీ సమాచారాన్ని నిర్వహించడం, సమీక్షించడం మరియు అప్‌డేట్ చేయడం

మీరు సైన్ ఇన్ చేసినప్పుడు, ఏ సమయంలో అయినా మీరు ఉపయోగించే సేవలలోకి వెళ్లి, మీరు సమాచారాన్ని సమీక్షించవచ్చు మరియు అప్డేట్ చేయవచ్చు. ఉదాహరణకు, Googleతో మీరు సేవ్ చేసే నిర్దిష్ట రకాల కంటెంట్ని నిర్వహించేలా చేయడానికిఫోటోలు మరియు డిస్క్ రెండూ రూపొందించబడ్డాయి.

మీ Google ఖాతాలో మీరు సేవ్ చేసిన సమాచారాన్ని సమీక్షించడం మరియు నియంత్రించడం కోసం కూడా మేం ఒక స్థలాన్ని రూపొందించాము. మీ Google ఖాతాలో ఇవి ఉంటాయి:

## గోప్యతా నియంత్రణలు

### కార్యకలాప నియంత్రణలు

మీ ఖాతాలో ఏ రకాల కార్యకలాపాన్ని సేవ్ చేయాలో నిర్ణయించండి. ఉదాహరణకు, మీ రోజువారీ ప్రయాణం కోసం మీరు ట్రాఫిక్ సూచనలను అందుకోవాలనుకుంటే మీ స్థాన చరిత్రను ఆన్ చేయవచ్చు లేదా మెరుగైన వీడియో సూచనలను పొందాలనుకుంటే మీ YouTube వీక్షణ చరిత్రను సేవ్ చేయవచ్చు.

కార్యకలాప నియంత్రణలకు వెళ్లండి

### ప్రకటన సెట్టింగ్‌లు

Googleలో మరియు ప్రకటనలను చూపడం కోసం Googleతో భాగస్వామ్యం ఉన్న ఇతర సైట్‌లు మరియు యాప్‌లలో మీకు చూపిన ప్రకటనలకు సంబంధించిన మీ ప్రాధాన్యతలను మీరు నిర్వహించవచ్చు. మీరు మీ ఆసక్తులను సవరించవచ్చు, మీకు మరింత సంబంధితంగా ఉండే ప్రకటనలను చూపడం కోసం మీ వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించాలా లేదా అన్నది ఎంచుకోవచ్చు మరియు నిర్దిష్ట వ్యాపార ప్రకటనలను ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చు.

ప్రకటన సెట్టింగ్‌లలోకి వెళ్లండి

### మీ గురించి

Google సేవల అంతటా ఇతరులు మీ గురించి ఏ సమాచారాన్ని చూడాలో నియంత్రించండి.

మీ గురించి విభాగంలోకి వెళ్లండి

### స్నేహితుల సిఫార్సులు

ప్రకటనలలో కనిపించే సమీక్షలు మరియు సిఫార్సులు వంటి మీ కార్యకలాపంతో పాటు మీ పేరు మరియు ఫోటోని చూపాలో లేదో ఎంచుకోండి.

పంచుకోబడ్డ ఎండార్స్‌మెంట్‌లకు వెళ్లండి

---

### మీరు భాగస్వామ్యం చేసే సమాచారం

Google+లో మీ ఖాతా ద్వారా సమాచారాన్ని ఎవరితో పంచుకోవాలో నియంత్రించండి.

మీరు షేర్ చేసే సమాచారంలోకి వెళ్లండి

---

## మీ సమాచారాన్ని సమీక్షించడం & అప్డేట్ చేయడానికిమార్గాలు

### నా కార్యకలాపం

మీరు Google సేవలను ఉపయోగించినప్పుడు సృష్టించబడే డేటాని మీరు నా కార్యకలాపంలో సమీక్షించవచ్చు మరియు నియంత్రించవచ్చు, మీరు చేసిన శోధనలు లేదా Google Playలో మీ సందర్శనలు వంటివి. మీరు తేదీ మరియు అంశం ఆధారంగా బ్రౌజ్ చేయవచ్చు మరియు మీ కార్యకలాపాన్ని పాక్షికంగా లేదా పూర్తిగా తొలగించవచ్చు.

నా కార్యకలాపంలోకి వెళ్లండి

---

### Google డాష్‌బోర్డ్

Google డాష్‌బోర్డ్‌ని ఉపయోగించి మీరు నిర్దిష్ట ఉత్పత్తులతో అనుబంధించబడిన సమాచారాన్ని నిర్వహించవచ్చు.

డాష్‌బోర్డ్‌లోకి వెళ్లండి

---

### మీ వ్యక్తిగత సమాచారం

మీ పేరు, ఇమెయిల్ మరియు ఫోన్ నెంబర్ వంటి మీ సంప్రదింపు సమాచారాన్ని నిర్వహించండి.

వ్యక్తిగత సమాచారంలోకి వెళ్లండి

---

మీరు సైన్ అవుట్ చేసినప్పుడు, మీ బ్రౌజర్ లేదా పరికరంతో అనుబంధించబడిన సమాచారాన్ని మీరు నిర్వహించవచ్చు, వీటితో సహా:

- సైన్ అవుట్ చేసినప్పుడు శోధన వ్యక్తిగతీకరణ: మీకు మరింత సంబంధితమైన ఫలితాలు మరియు సిఫార్సులను అందించడం కోసం మీ శోధన కార్యకలాపాన్ని ఉపయోగించాలా లేదా అన్నది ఎంచుకోండి.

- YouTube సెట్టింగ్‌లు: మీ YouTube శోధన చరిత్ర మరియు మీ YouTube వీక్షణ చరిత్రను పాజ్ చేయండి మరియు తొలగించండి.

- ప్రకటన సెట్టింగ్‌లు: Googleలో మరియు ప్రకటనలను చూపడం కోసం Googleతో భాగస్వామ్యం ఉన్న సైట్‌లు మరియు యాప్‌లలో మీకు చూపే ప్రకటనలకు సంబంధించిన మీ ప్రాధాన్యతలను నిర్వహించండి.

## మీ సమాచారాన్ని ఎగుమతి చేయడం, తీసివేయడం & తొలగించడం

మీరు మీ సమాచారాన్ని బ్యాకప్ చేయాలనుకుంటే లేదా దానిని Google వెలుపలి సేవతో ఉపయోగించాలనుకుంటే, మీరు మీ Google ఖాతాలోని కంటెంట్ కాపీని ఎగుమతి చేయవచ్చు.

---

మీ డేటాని ఎగుమతి చేయండి

---

వర్తించే చట్టం ఆధారంగా, నిర్దిష్ట Google సేవల నుండి మీ కంటెంట్‌ని తీసివేయమని కూడా అభ్యర్థించవచ్చు.

మీ సమాచారాన్ని తొలగించాలంటే, మీరు ఇలా చేయవచ్చు:

- నిర్దిష్ట Google సేవలు నుండి మీ కంటెంట్‌ని తొలగించవచ్చు

- నా కార్యకలాపంని ఉపయోగించి మీ ఖాతా నుండి నిర్దిష్ట అంశాల కోసం వెతికి, వాటిని తొలగించవచ్చు

- నిర్దిష్ట Google ఉత్పత్తులను తొలగించడం ద్వారా ఆ ఉత్పత్తులలో అనుబంధించబడిన మీ సమాచారాన్ని కూడా తొలగించండి

- మీ మొత్తం Google ఖాతాను తొలగించండి

---

మీ సమాచారాన్ని తొలగించండి

---

చివరిగా, ఊహించని విధంగా, మీ ఖాతాని మీరు ఉపయోగించడం సాధ్యం కాని పక్షంలో, నిష్క్రియ ఖాతా మేనేజర్‌ని ఉపయోగించి మీ Google ఖాతాలోని కొన్ని భాగాల యాక్సెస్‌ని ఇతరులకు అందించవచ్చు.

---

మీరు Google ఖాతాతో సైన్ ఇన్ చేసారా లేదా అన్న దానితో సంబంధం లేకుండా Google సేకరించే సమాచారాన్ని నియంత్రించడానికి కొన్ని ఇతర మార్గాలు ఉన్నాయి, వీటితో సహా:

- బ్రౌజర్ సెట్టింగ్‌లు: ఉదాహరణకు, Google మీ బ్రౌజర్లో కుక్కీని సెట్ చేసినప్పుడు మీకు సూచించే విధంగా మీరు మీ బ్రౌజర్ని కాన్ఫిగర్ చేయవచ్చు. నిర్దిష్ట డొమైన్ నుండి లేదా అన్ని డొమైన్ల నుండి అన్ని కుక్కీలను బ్లాక్ చేసే విధంగా కూడా మీరు మీ బ్రౌజర్ని కాన్ఫిగర్ చేయవచ్చు. కానీ, మా సేవలు మీ భాషా ప్రాధాన్యతలను గుర్తుంచుకోవడం వంటి పనులు సరిగ్గా చేయడానికి కుక్కీలపై ఆధారపడతాయి అని గుర్తుంచుకోండి.
- పరికర స్థాయి సెట్టింగ్‌లు: మేం సేకరించే సమాచారాన్ని నిర్ణయించగల నియంత్రణలు మీ పరికరంలో ఉండవచ్చు. ఉదాహరణకు, మీ Android పరికరంలో మీరు స్థాన సెట్టింగ్లను సవరించవచ్చు.

---

మీ సమాచారాన్ని షేర్ చేయడం

# మీరు మీ సమాచారాన్ని ఎప్పుడు షేర్ చేస్తారు

మా అనేక సేవలలో మీరు ఇతరులతో సమాచారాన్ని షేర్ చేయవచ్చు మరియు మీరు ఎలా షేర్ చేయాలి అన్నది మీరు నియంత్రించవచ్చు. ఉదాహరణకు, మీరు YouTubeలో వీడియోలను పబ్లిక్‌గా షేర్ చేయవచ్చు లేదా మీ వీడియోలను ప్రైవేట్‌గా ఉంచవచ్చు. గుర్తుంచుకోండి, మీరు సమాచారాన్ని పబ్లిక్‌గా షేర్ చేసినట్లయితే, Google శోధనతో సహా ఇతర శోధన ఇంజిన్‌ల ద్వారా మీ కంటెంట్‌ని యాక్సెస్ చేయవచ్చు.

మీరు సైన్ ఇన్ చేసినప్పుడు కొన్ని Google సేవలతో ఇంటరాక్ట్ చేసినప్పుడు, అంటే, YouTube వీడియోల వ్యాఖ్యలు చేయడం లేదా Playలో ఒక పాటను సమీక్షించడం వంటివి చేసినప్పుడు, మీ కార్యకలాపం పక్కన మీ పేరు మరియు ఫోటో కనిపిస్తాయి. మీ స్నేహితుల సిఫార్సుల సెట్టింగ్ ఆధారంగా మేం ఈ సమాచారాన్ని ప్రకటనలలో కూడా చూపవచ్చు.

# Google మీ సమాచారాన్ని ఎప్పుడు షేర్ చేస్తుంది

కింది సందర్భాలలో మినహా, మేం మీ వ్యక్తిగత సమాచారాన్ని Google వెలుపలి కంపెనీలు, సంస్థలు లేదా వ్యక్తులతో షేర్ చేయము:

## మీ సమ్మతితో

మీ సమ్మతిని తీసుకున్న తర్వాత మేం వ్యక్తిగత సమాచారాన్ని Google వెలుపల షేర్ చేస్తాం. ఉదాహరణకు, మీరు రైడ్-షేరింగ్ సేవ నుండి రైడ్ని అభ్యర్థించడం కోసం Google Homeని ఉపయోగిస్తే, మీ చిరునామాని ఆ సేవతో షేర్ చేయడం కంటే ముందు మేం మీ అనుమతిని తీసుకుంటాము. ఏదైనా ముఖ్యమైన వ్యక్తిగత సమాచారం షేర్ చేయడం కంటే ముందు మేం మీ నుండి ప్రత్యేకంగా సమ్మతిని తీసుకుంటాము.

## డొమైన్ నిర్వాహకులతో

మీరు Google సేవలను (G Suite వంటివి) ఉపయోగించే విద్యార్థి లేదా సంస్థలో పని చేసే వ్యక్తి అయితే, మీ ఖాతాని నిర్వహించే మీ డొమైన్ నిర్వాహకుడు మరియు పునఃవిక్రేతలు మీ Google ఖాతాకు యాక్సెస్‌ని కలిగి ఉంటారు. వారు ఇవి చేయగలరు:

- మీ ఖాతాలో నిల్వ చేసిన సమాచారాన్ని యాక్సెస్ చేయవచ్చు మరియు తిరిగి పొందవచ్చు, మీ ఇమెయిల్ వంటివి
- మీ ఖాతాకు సంబంధించిన గణాంకాలను వీక్షించవచ్చు, మీరు ఇన్‌స్టాల్ చేసిన యాప్‌ల సంఖ్య వంటివి
- మీ ఖాతా పాస్‌వర్డ్‌ని మార్చవచ్చు
- మీ ఖాతా యాక్సెస్‌ని తాత్కాలికంగా లేదా శాశ్వతంగా నిలిపివేయవచ్చు
- వర్తించదగిన చట్టం, నిబంధన, చట్టపరమైన ప్రక్రియ లేదా అమలు చేయదగిన ప్రభుత్వపరమైన అభ్యర్థనను పూర్తి చేయడానికి మీ ఖాతా సమాచారాన్ని స్వీకరించవచ్చు
- మీ సమాచారాన్ని లేదా మీ గోప్యతా సెట్టింగ్‌లను తొలగించగల లేదా సవరించగల మీ సామర్థ్యాన్ని నియంత్రించవచ్చు

## బాహ్య ప్రాసెసింగ్ కోసం

మా సూచనల ఆధారంగా మరియు మా గోప్యతా విధానం మరియు ఏదైనా ఇతర సముచిత గోప్యనీయత మరియు భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా, మా తరపున ప్రాసెస్ చేయడానికి మా అనుబంధ సంస్థలు లేదా ఇతర విశ్వసనీయ వ్యాపారాలు లేదా వ్యక్తులకు మేం వ్యక్తిగత సమాచారాన్ని అందిస్తాం. ఉదాహరణకు, కస్టమర్ మద్దతును అందించడంలో మాకు సహాయపడటం కోసం మేం సేవా ప్రదాతలను ఉపయోగించవచ్చు.

## చట్టబద్ధ కారణాల కోసం

సమాచారాన్ని యాక్సెస్, వినియోగం, నిల్వ లేదా బహిర్గతం చేయడం నిజంగా అవసరం అని మేం దృఢంగా విశ్వసించినప్పుడు వ్యక్తిగత సమాచారాన్ని Google వెలుపల షేర్ చేస్తాం:

- ఏదైనా వర్తించదగిన చట్టం, నియమం, చట్టపరమైన ప్రక్రియ లేదా అమలు చేయదగిన ప్రభుత్వ అభ్యర్థన మేరకు చేయాల్సినప్పుడు. మా పారదర్శకతా నివేదికలో మాకు ప్రభుత్వం నుండి వచ్చిన అభ్యర్థనల సంఖ్య మరియు రకం గురించి మేం సమాచారాన్ని షేర్ చేస్తాం.
- సంభావ్య ఉల్లంఘనల విచారణతో సహా వర్తించదగిన సేవా నిబంధనలను అమలు చేయడం.
- మోసం, భద్రత లేదా సాంకేతిక సమస్యలను గుర్తించడం, నివారించడం లేదా పరిష్కరించడం.

- చట్టప్రకారం అవసరమైన లేదా అనుమతించబడిన పరిధి మేరకు, Google, మా వినియోగదారులు లేదా పబ్లిక్ హక్కులు, ఆస్తి లేదా భద్రతకు జరిగే హానిని నివారించడం.

మేం వ్యక్తిగతంగా గుర్తించలేని సమాచారంని పబ్లిక్గా మరియు ప్రచురణకర్తలు, ప్రకటనకర్తలు, డెవలపర్లు లేదా హక్కుదారులు వంటి మా భాగస్వాములతో షేర్ చేయవచ్చు. ఉదాహరణకు, మా సేవలలో సాధారణ వినియోగం గురించి ట్రెండ్లను చూపడం కోసం సమాచారాన్ని పబ్లిక్గా షేర్ చేయవచ్చు. నిర్దిష్ట భాగస్వాములు వ్యాపార ప్రకటనలు మరియు అంచనా అవసరాల కోసం వారి స్వంత కుక్కీలు లేదా సారూప్య సాంకేతికతలను ఉపయోగించి మీ బ్రౌజర్ లేదా పరికరం నుండి సమాచారాన్ని సేకరించడానికి మేం వారిని అనుమతిస్తాం.

Google కనుక ఆస్తుల విలీనం, స్వాధీనం లేదా విక్రయంలో పాల్గొన్నట్లయితే, మేం మీ వ్యక్తిగత సమాచారం గోప్యతను కొనసాగిస్తాం మరియు వ్యక్తిగత సమాచారం బదిలీ కావడం లేదా వేరే గోప్యతా విధానానికి కట్టుబడి ఉండేలా మారడం కంటే ముందు, దాని కారణంగా ప్రభావితమయ్యే వినియోగదారులకు ముందస్తు నోటీసుని అందిస్తాం.

---

మీ సమాచారాన్ని సురక్షితంగా ఉంచడం

# మీ సమాచారాన్ని రక్షించడం కోసం మేం మా సేవలలో భద్రతను రూపొందిస్తాం

అన్ని Google ఉత్పత్తులు కూడా మీ సమాచారాన్ని నిరంతరం రక్షించే విధంగా శక్తివంతమైన భద్రతా ఫీచర్లతో రూపొందించబడ్డాయి. భద్రతా ప్రమాదాలు మిమ్మల్ని చేరడం కంటే ముందే గుర్తించి, ఆటోమేటిక్గా బ్లాక్ చేయడంలో మా సేవల నిర్వహణ నుండి మేం పొందే అంతర్దృష్టులు మాకు సహాయపడతాయి. అలాగే, మీకు తెలియజేయాల్సిన అవసరం ఉన్న ఏదైనా ప్రమాదాన్ని మేం గుర్తించినట్లయితే, దాని గురించి మేం మీకు తెలియజేస్తాం మరియు మెరుగైన రక్షణను పొందడంలో మీరు అనుసరించాల్సిన దశలను మీకు తెలియజేస్తాం.

మా వద్ద ఉన్న సమాచారాన్ని అనధికారికంగా యాక్సెస్, మార్పులు, బహిర్గతం లేదా నిర్మూలన వంటివి జరగకుండా మిమ్మల్ని మరియు Googleని రక్షించడానికి మేం తీవ్రంగా శ్రమిస్తాం, వీటితో సహా:

- మీ డేటాని ప్రైవేట్గా బదిలీ చేసే సమయంలో మేం ఎన్క్రిప్షన్ని ఉపయోగిస్తాం
- మీ ఖాతాని రక్షించడంలో సహాయపడటం కోసం మేం సురక్షిత బ్రౌజింగ్, భద్రతా తనిఖీ మరియు 2 దశల ధృవీకరణ వంటి అనేక రకాల భద్రతా ఫీచర్లను అందిస్తాం
- మా సిస్టమ్లలో అనధికారిక యాక్సెస్ని నివారించడం కోసం మేం భౌతికపరమైన భద్రతా ప్రమాణాలతో పాటు మా సమాచార సేకరణ, నిల్వ మరియు ప్రాసెసింగ్ పద్ధతులను మేం సమీక్షిస్తాం
- వ్యక్తిగత సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికిదానిని ఉపయోగించాల్సిన అవసరం ఉన్న Google ఉద్యోగులు, కాంట్రాక్టర్లు మరియు ఏజెంట్లను మాత్రమే దానిని ఉపయోగించేలా మేం యాక్సెస్ని నియంత్రిస్తాం. ఈ యాక్సెస్ని కలిగిన ఎవరైనా కూడా కఠినమైన ఒప్పంద గోప్యతా బాధ్యతలకు కట్టుబడి ఉండాలి మరియు ఈ బాధ్యతలకు సక్రమంగా నిర్వర్తించని వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చు లేదా వారిని శాశ్వతంగా తొలగించవచ్చు.

మీ సమాచారాన్ని ఎగుమతి చేయడం & తొలగించడం

## మీరు ఏ సమయంలో అయినా మీ Google ఖాతా నుండి మీ సమాచారం కాపీని ఎగుమతి చేయవచ్చు లేదా దానిని తొలగించవచ్చు

మీరు మీ సమాచారాన్ని బ్యాకప్ చేయాలనుకుంటే లేదా దానిని Google వెలుపలి సేవతో ఉపయోగించాలనుకుంటే, మీరు మీ Google ఖాతాలోని కంటెంట్ కాపీని ఎగుమతి చేయవచ్చు.

మీ డేటాని ఎగుమతి చేయండి

మీ సమాచారాన్ని తొలగించాలంటే, మీరు ఇలా చేయవచ్చు:

- నిర్దిష్ట Google సేవలు నుండి మీ కంటెంట్‌ని తొలగించవచ్చు
- నా కార్యకలాపంని ఉపయోగించి మీ ఖాతా నుండి నిర్దిష్ట అంశాల కోసం వెతికి, వాటిని తొలగించవచ్చు
- నిర్దిష్ట Google ఉత్పత్తులను తొలగించడం ద్వారా ఆ ఉత్పత్తులలో అనుబంధించబడిన మీ సమాచారాన్ని కూడా తొలగించండి
- మీ మొత్తం Google ఖాతాను తొలగించండి

మీ సమాచారాన్ని తొలగించండి

కొన్ని సందర్భాలలో, చట్టపరమైన వ్యాపారం లేదా చట్టపరమైన అవసరం కోసం డేటాని నిల్వ ఉంచాల్సినప్పుడు పరిమిత సమయ వ్యవధుల పాటు మేము దానిని నిల్వ చేయవచ్చు. మీ సమాచారాన్ని తొలగించడానికి మాకు ఎంత సమయం పడుతుంది అన్న దానితో పాటు Google యొక్క డేటా నిల్వ వ్యవధులు గురించి మీరు చదవచ్చు.

సమాచారం ప్రమాదవశాత్తూ లేదా మోసపూరితంగా తొలగించడకుండా మా సేవలు రక్షించే విధంగా మేం జాగ్రత్తలు తీసుకుంటాము. ఇందుచేత, మీరు ఏదైనా తొలగించడం మరియు మా యాక్టివ్ మరియు బ్యాకప్ సిస్టమ్ల నుండి కాపీలను తొలగించడం మధ్య ఆలస్యాలు ఉండవచ్చు.

నియమకర్తలకు అనుకూలంగా ఉండటం & సహకరించడం

మేం ఈ గోప్యతా విధానాన్ని తరచుగా సమీక్షిస్తుంటాము మరియు మీ సమాచారాన్ని దీనికి అనుగుణంగానే ప్రాసెస్ చేస్తున్నట్లు నిర్ధారించుకుంటాము.

## డేటా బదిలీలు

మాకు ప్రపంచవ్యాప్తంగా సర్వర్లు ఉన్నాయి మరియు మేం మీ సమాచారాన్ని మీరు నివసిస్తున్న దేశం వెలుపల ఉన్న సర్వర్లలో ప్రాసెస్ చేయవచ్చు. విభిన్న దేశాలలో డేటా రక్షణ చట్టాలు విభిన్నంగా ఉంటాయి, కొన్ని దేశాలలో ఇతర దేశాల కంటే ఎక్కువ రక్షణ ఉంటుంది. మీ సమాచారం ఎక్కడ ప్రాసెస్ చేయబడుతుందో అన్న దానితో సంబంధం లేకుండా, మేం ఈ విధానంలో ఉన్న ఒకే రకమైన రక్షణలను వర్తింపజేస్తాం. డేటా బదిలీకి సంబంధించి మేం EU-US మరియు స్విస్-US గోప్యతా సంరక్షణ పద్ధతుల వంటి నిర్దిష్ట చట్టపరమైన పద్ధతులు కూడా పాటిస్తాం.

మేం క్రమబద్ధమైన వ్రాతపూర్వక ఫిర్యాదులను అందుకున్నప్పుడు, ప్రతిస్పందనగా ఫిర్యాదుదారుని సంప్రదిస్తాం. మీ డేటా బదిలీకి సంబంధించి మేం మీతో నేరుగా పరిష్కరించుకోలేని ఏవైనా ఫిర్యాదులను పరిష్కరించడానికి స్థానిక డేటా పరిరక్షణ అధీకృత సంస్థలతో సహా సముచిత నియంత్రణ అధీకృత సంస్థలతో కలిసి పని చేస్తాం.

## ఐరోపా ఆవశ్యకతలు

మీ సమాచారాన్ని ప్రాసెస్ చేయడానికి ఐరోపా సమాఖ్య (EU) డేటా రక్షణ చట్టం వర్తించేలా అయితే, ఈ విధానంలో వివరించబడిన నియంత్రణలను మేం మీకు అందిస్తాం, కనుక మీ సమాచారానికి సంబంధించి యాక్సెస్ చేయడం, అప్డేట్ చేయడం, తీసివేయడం మరియు ప్రాసెసింగ్ని నియంత్రించడాన్ని అభ్యర్థించడం కోసం మీరు మీ హక్కులను వినియోగించుకోవచ్చు. మీ సమాచారాన్ని ప్రాసెస్ చేయడం లేదా మీ సమాచారాన్ని మరో సేవకు ఎగుమతి చేయడాన్ని వ్యతిరేకించగల హక్కు కూడా మీకు ఉంది.

కింది చట్టపరమైన నియమాల ఆధారంగా, ఈ విధానంలో వివరించబడిన అవసరాల కోసం మేం మీ సమాచారాన్ని ప్రాసెస్ చేస్తాం:

### మీ సమ్మతితో

నిర్దిష్ట అవసరాల కోసం మీ సమాచారాన్ని ప్రాసెస్ చేయడం కంటే ముందు మేం మీకు అంగీకారాన్ని అడుగుతాము మరియు ఏ సమయంలో అయినా మీ సమ్మతిని ఉపసంహరించుకోగల హక్కు మీకు ఉంది. ఉదాహరణకు, ప్రకటనల వంటి వ్యక్తిగతీకరించబడిన సేవలను మీకు అందించడం కోసం మేం మీ సమ్మతిని అడుగుతాము. ప్రసంగ గుర్తింపు కోసం మీ వాయిస్ మరియు ఆడియో కార్యకలాపాన్ని సేకరించడం కోసం మేం మీ సమ్మతిని అడుగుతాము. మీ Google ఖాతాలో మీరు ఈ సెట్టింగ్లను నిర్వహించవచ్చు.

### మా చట్టపరమైన అవసరాలను పూర్తి చేసే సమయంలో

మీ గోప్యతను రక్షించగల సముచితమైన రక్షణ ఛత్రాలు వర్తింపజేస్తూ మా చట్టపరమైన అవసరాలు మరియు మూడవ పక్షాలు అవసరాల కోసం మీ సమాచారాన్ని మేం ప్రాసెస్ చేస్తాం. అంటే, మేం మీ సమాచారాన్ని కొన్ని అవసరాల కోసం ప్రాసెస్ చేస్తాం, వీటితో సహా:

- మా వినియోగదారుల అవసరాలను నెరవేర్చగల విధంగా మా సేవలను అందించడం, నిర్వహించడం మరియు మెరుగుపరచడం
- మా వినియోగదారులకు ఉపయోగకరమైన కొత్త ఉత్పత్తులు మరియు ఫీచర్‌లను రూపొందించడం
- మా సేవల పనితీరుని నిర్ధారించుకోవడం మరియు మెరుగుపరచడం కోసం మా సేవలను వినియోగదారులు ఎలా ఉపయోగిస్తున్నారో అర్థం చేసుకోవడం
- మీకు మెరుగైన వినియోగదారు అనుభవాన్ని అందించడం కోసం మా సేవలను అనుకూలీకరించడం
- మా సేవల గురించి వినియోగదారులకు తెలియజేసే విధంగా మార్కెటింగ్ చేయడం
- మా అనేక సేవలను వినియోగదారులకు ఉచితంగా అందుబాటులో ఉంచే విధంగా వ్యాపార ప్రకటనలను అందించడం
- మా సేవలలో మోసం, దుర్వినియోగం, భద్రత లేదా సాంకేతిక సమస్యలను గుర్తించడం, నివారించడం లేదా పరిష్కరించడం
- చట్టప్రకారం అవసరమైన లేదా అనుమతించబడిన పరిధి మేరకు, Google, మా వినియోగదారులు లేదా పబ్లిక్ హక్కులు, ఆస్తి లేదా భద్రతకు జరిగే హానిని నివారించడం
- మా వినియోగదారులు మరియు పబ్లిక్‌కి ప్రయోజనకరంగా ఉండే విధంగా మా సేవలను మెరుగుపరచడం కోసం పరిశోధనను నిర్వహించడం
- డెవలపర్‌లు మరియు హక్కుదారులు వంటి మా భాగస్వాములకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించడం
- వర్తించదగ్గ సేవా నిబంధనల సంభావ్య ఉల్లంఘనల విచారణతో పాటు చట్టపరమైన క్లెయిమ్లను అమలు చేయడం

## మేం సేవను అందించే సమయంలో

ఒప్పందం ప్రకారం మీరు అభ్యర్థించిన సేవను మీకు అందించడం కోసం మేం మీ డేటాని ప్రాసెస్ చేస్తాం. ఉదాహరణకు, మీరు అదనపు Google డిస్క్ నిల్వను కొనుగోలు చేసినప్పుడు మేం మీ చెల్లింపు సమాచారాన్ని ప్రాసెస్ చేస్తాం.

## మేం చట్టపరమైన బాధ్యతలను నిర్వర్తించే సమయంలో

చట్టబద్ధంగా చేయాల్సి వచ్చినప్పుడు మేం మీ డేటాని ప్రాసెస్ చేస్తాం, ఉదాహరణకు, మేం చట్టపరమైన ప్రక్రియ లేదా అమలు చేయదగ్గ ప్రభుత్వ అభ్యర్థనకు ప్రతిస్పందించడం.

మీకు ప్రశ్నలు ఉన్నట్లయితే, మీరు Googleని మరియు మా డేటా రక్షణ కార్యాలయాన్ని సంప్రదించవచ్చు. స్థానిక చట్టం ప్రకారం మీ హక్కులకు సంబంధించి మీకు ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే మీరు మీ స్థానిక డేటా రక్షణ అధికార సంస్థను సంప్రదించవచ్చు.

---

ఈ విధానం గురించి

## ఈ విధానం ఎప్పుడు వర్తిస్తుంది

YouTube, Android మరియు తృతీయపక్ష సైట్లలో అందించబడే వ్యాపార ప్రకటన సేవల వంటి సేవలతో పాటు Google LLC మరియు దాని అనుబంధ సంస్థలు అందించే అన్ని సేవలకు ఈ గోప్యతా విధానం వర్తిస్తుంది. ఈ గోప్యతా విధానంలో పేర్కొనబడకుండా వేరే గోప్యతా విధానాలను కలిగిన సేవలకు ఈ గోప్యతా విధానం వర్తించబడదు.

ఈ గోప్యతా విధానం వర్తించని సందర్భాలు:

- మా సేవలను ప్రచారం చేసే ఇతర కంపెనీలు మరియు సంస్థల సమాచార పద్ధతులు
- Google సేవలను కలిగి ఉండే ఉత్పత్తులు లేదా సైట్‌లతో సహా ఇతర సంస్థలు లేదా వ్యక్తుల ద్వారా అందించబడే సేవలు శోధన ఫలితాల్లో ప్రదర్శించబడతాయి లేదా మీ సేవల నుండి లింక్ చేయబడతాయి

## ఈ విధానానికి మార్పులు

మేం ఈ గోప్యతా విధానాన్ని ఎప్పటికప్పుడు మారుస్తుంటాము. మేం మీ ప్రత్యేక సమ్మతి లేకుండా ఈ గోప్యతా విధానంలో మీ హక్కులను తగ్గించబోము. మేం ఎల్లప్పుడూ చివరి మార్పులు ప్రచురించబడిన తేదీని సూచిస్తాం మరియు మేం మీ సమీక్ష కోసం ఆర్కైవ్ చేసిన వెర్షన్లకు యాక్సెస్ ఆఫర్ చేస్తాం. మార్పులు గణనీయంగా ఉంటే, మేం మరింత ప్రముఖంగా నోటీసును అందిస్తాం (నిర్దిష్ట సేవల కోసం గోప్యతా విధానానికి సంబంధించిన మార్పుల ఇమెయిల్ నోటిఫికేషన్తో సహా).

---

సంబంధిత గోప్యత పద్ధతులు

## నిర్దిష్ట Google సేవలు

కింది గోప్యతా నోటీసులు కొన్ని Google సేవల గురించి అదనపు సమాచారాన్ని అందిస్తాయి:

- Chrome & Chrome ఆపరేటింగ్ సిస్టమ్
- Play పుస్తకాలు
- Payments

- Fiber
- ప్రాజెక్ట్ Fi
- విద్య కోసం G సూట్
- చిన్నారుల కోసం Youtube
- Family Linkతో నిర్వహిస్తున్న Google ఖాతాలు

## ఇతర ఉపయోగకరమైన వనరులు

మా ఆచరణలు మరియు గోప్యత సెట్టింగ్ల గురించి మరింత తెలుసుకోవడానికి కింది లింక్లు మీ కోసం ఉపయోగకరమైన వనరులు హైలైట్ చేస్తాం.

- మీ Google ఖాతా మీరు మీ ఖాతాను నిర్వహించడానికి ఉపయోగించగల అనేక సెట్టింగ్‌లకు నిలయం వంటిది
- గోప్యతా పరిశీలన మీ Google ఖాతా కోసం కీలక గోప్యతా సెట్టింగ్‌లకు మీకు మార్గనిర్దేశం చేస్తుంది
- Google భద్రతా కేంద్రం సురక్షితంగా ఉండటానికి & భద్రంగా ఉండటానికి సలహాలు ఇస్తుంది
- Google గోప్యత సైట్ మేం మీ సమాచారాన్ని ఎలా ప్రైవేట్గా ఉంచుతాము మరియు సురక్షితంగా ఉంచుతాము అనేవాటి గురించి మరింత సమాచారాన్ని అందిస్తుంది
- గోప్యత & నిబంధనలు ఈ గోప్యతా విధానం మరియు మా సేవా నిబంధనలకు సంబంధించి మరింత సందర్భాన్ని అందిస్తుంది
- సాంకేతికతలు మరియు నియమాలు వీటి గురించి మరింత సమాచారాన్ని కలిగి ఉంటాయి:
  - కుకీలను Google ఎలా ఉపయోగిస్తుంది
  - వ్యాపార ప్రకటనల కోసం ఉపయోగించిన సాంకేతికతలు
  - ఫోటోల్లో ముఖాల వంటి అంశాలను గుర్తించడానికి నమూనా గుర్తింపును Google ఎలా ఉపయోగిస్తుంది
  - మా వ్యాపార ప్రకటనలు, విశ్లేషణలు మరియు సామాజిక ఉత్పత్తులను ఉపయోగించే వెబ్‌సైట్‌లను మీరు సందర్శించినప్పుడు Googleతో షేర్ అయ్యే డేటా గురించి వివరించే పేజీ.
  - మీరు మా భాగస్వాముల యొక్క సైట్‌లు లేదా అనువర్తనాలను ఉపయోగించేటప్పుడు Google డేటాను ఎలా ఉపయోగిస్తుంది

## మీకు అత్యంత ఉపయోగకరంగా ఉండగల ప్రకటనలు

ఉదాహరణకు, మీరు YouTubeలో వంటకు సంబంధించిన వీడియోలను చూసినట్లయితే, మీరు వెబ్‌ని బ్రౌజ్ చేసే సమయంలో వంటకు సంబంధించిన మరిన్ని ప్రకటనలను చూడవచ్చు. మీ రమారమి స్థానాన్ని గుర్తించడం కోసం మేము మీ IP చిరునామాని కూడా ఉపయోగించవచ్చు, తద్వారా మీరు "బిర్యానీ" కోసం వెతికినట్లయితే మేము మీకు సమీపంలో ఉన్న బిర్యానీ బట్వాడా సేవలకు సంబంధించిన ప్రకటనలను మీకు చూపగలము. Google ప్రకటనల గురించి మరియు ఎందుకని మీరు నిర్దిష్ట ప్రకటనలను చూస్తున్నారు అన్నవి మరింత తెలుసుకోండి.

## ఆన్‌లైన్‌లో మీరు ఎక్కువగా శ్రద్ధ వహించే వ్యక్తులు

ఉదాహరణకు, మీరు కంపోజ్ చేసే ఇమెయిల్‌లోని గ్రహీత, Cc లేదా Bcc ఫీల్డ్‌లో ఒక చిరునామాని టైప్ చేసేలా అయితే, మీరు అత్యంత ఎక్కువగా సంప్రదించే వ్యక్తుల ఆధారంగా Gmail మీకు చిరునామాలను సూచించవచ్చు.

## ఫోన్ నంబర్

మీరు మీ ఖాతాకు మీ ఫోన్ నంబర్‌ని జోడించినట్లయితే, మీ సెట్టింగ్‌ల ఆధారంగా Google సేవల అంతటా ఇది అనేక అవసరాల కోసం ఉపయోగించబడవచ్చు. ఉదాహరణకు, మీరు మీ పాస్‌వర్డ్‌ని మర్చిపోయినప్పుడు మీ ఖాతాను యాక్సెస్ చేయడంలో మీకు సహాయపడటం, మిమ్మల్ని కనుగొనడం మరియు మీతో కనెక్ట్ కావడంలో ఇతరులకు సహాయడటం మరియు మీకు మరింత సంబంధితమైన ప్రకటనలను చూపడం వంటివి. మరింత తెలుసుకోండి

## చెల్లింపు సమాచారం

ఉదాహరణకు, మీరు మీ Google ఖాతాకు క్రెడిట్ కార్డ్ లేదా ఇతర చెల్లింపు పద్ధతిని జోడించినట్లయితే, మా సేవల అంతటా అనేక అంశాలను కొనుగోలు చేయడం కోసం మీరు దానిని ఉపయోగించవచ్చు, Play స్టోర్‌లో యాప్‌ల వంటివి. మీ చెల్లింపును ప్రాసెస్ చేయడంలో సహాయపడటం కోసం మేము మీ వ్యాపార పన్ను ID వంటి ఇతర సమాచారాన్ని కూడా అడగవచ్చు. కొన్ని సందర్భాలలో, మేము మీ గుర్తింపుని ధృవీకరించాల్సి ఉండవచ్చు మరియు అందుకోసం సమాచారాన్ని అడగవచ్చు.

మీకు అవసరమైనంత వయస్సు ఉందో లేదో నిర్ధారించుకోవడం కోసం కూడా మేము చెల్లింపు సమాచారాన్ని ఉపయోగించవచ్చు, ఉదాహరణకు, Google ఖాతాని కలిగి ఉండటానికి అవసరమైనంత వయస్సు మీకు లేదని సూచించే విధంగా మీరు పుట్టిన తేదీని తప్పుగా నమోదు చేయడం. మరింత తెలుసుకోండి

## పరికరాలు

మీరు Google Play నుండి కొనుగోలు చేసిన యాప్‌ని ఇన్‌స్టాల్ చేయడం లేదా చలన చిత్రాన్ని వీక్షించడం కోసం ఏ పరికరాన్ని ఉపయోగించాలో నిర్ణయించడంలో మీకు సహాయపడటం కోసం మేము మీ పరికరాల నుండి సమాచారాన్ని ఉపయోగించవచ్చు.

మీ ఖాతాని రక్షించడం కోసం కూడా మేము ఈ సమాచారాన్ని ఉపయోగిస్తాము.

## Google యాప్‌లను కలిగిన Android పరికరం

Google యాప్‌లను కలిగిన Android పరికరాలు అంటే Google లేదా మా భాగస్వాములలో ఎవరైనా విక్రయించిన పరికరాలు, అంటే, ఫోన్‌లు, కెమెరాలు, వాహనాలు, ధరించగల పరికరాలు మరియు టెలివిజన్‌లు వంటివి. Gmail, మ్యాప్స్, మీ ఫోన్ యొక్క కెమెరా మరియు ఫోన్ డయలర్, వచనం-నుండి-ప్రసంగం మార్పిడి, కీబోర్డ్ ఇన్‌పుట్ మరియు భద్రతా ఫీచర్‌ల వంటి Google Play సేవలు మరియు ఇతర ముందుగా ఇన్‌స్టాల్ చేయబడిన యాప్‌లను ఈ పరికరాలు ఉపయోగిస్తాయి.

## కంటెంట్ మరియు ప్రకటనలలో వీక్షణలు మరియు ఇంటరాక్షన్‌లు

ఉదాహరణకు, ప్రకటనలలో వీక్షణలు మరియు పరస్పర చర్యల గురించి మేము సమాచారాన్ని సేకరిస్తాము, తద్వారా మేము ప్రకటనకర్తలకు ఏకీకృత నివేదికలను అందించగలము, ఒక పేజీలో మేము వారి ప్రకటనను చూపామా లేదా మరియు ప్రకటనను వీక్షకులు చూడవచ్చా లేదా వంటివి. ప్రకటనపై మీరు మీ మౌస్‌ని ఎలా కదిలిస్తున్నారు లేదా ప్రకటన కనిపిస్తున్న పేజీలో మీరు పరస్పర చర్య చేస్తున్నారా లేదా వంటివి ఇతర పరస్పర చర్యలను కూడా మేము అంచనా వేస్తాము.

## మీ Google ఖాతాతో సమకాలీకరించబడుతుంది

మీరు మీ Google ఖాతాతో Chrome సమకాలీకరణను ప్రారంభించినట్లయితే మీ Chrome బ్రౌజింగ్ చరిత్ర కేవలం మీ ఖాతాలో మాత్రమే సేవ్ చేయబడుతుంది. మరింత తెలుసుకోండి

## కాల్‌లు చేయడం మరియు అందుకోవడం లేదా సందేశాలు పంపడం మరియు అందుకోవడం కోసం సేవలు

ఈ సేవలకు సంబంధించిన ఉదాహరణలు:

- జాతీయ మరియు అంతర్జాతీయ కాల్‌లు చేయడం కోసం Google Hangouts
- కాల్‌లు చేయడం, వచన సందేశాలు పంపడం మరియు వాయిస్‌మెయిల్‌ని నిర్వహించడం కోసం Google Voice
- ఫోన్ ప్లాన్ కోసం Project Fi

## మీ పరికరం నుండి సెన్సార్ డేటా

మీ స్థానాన్ని మరియు కదలికను మెరుగ్గా అర్థం చేసుకోవడంలో ఉపయోగించబడే సెన్సార్‌లు మీ పరికరంలో ఉండవచ్చు. ఉదాహరణకు, మీ వేగాన్ని గుర్తించడం కోసం యాక్సిలెరోమీటర్ ఉపయోగించబడుతుంది మరియు మీరు ప్రయాణిస్తున్న దిశను

అంచనా వేయడం కోసం గైరోస్కోప్ ఉపయోగించబడుతుంది.

## మీ పరికరానికి సమీపంలో ఉన్న అంశాల గురించి సమాచారం

మీరు Androidలో Google స్థాన సేవలను ఉపయోగించినట్లయితే, Google మ్యాప్స్ వంటి మీ స్థానంపై ఆధారపడిన యాప్‌ల పనితీరును మేము మెరుగుపరచగలము. మీరు Google స్థాన సేవలను ఉపయోగించినట్లయితే, మీ పరికరం దాని స్థానం, సెన్సార్‌లు (యాక్సిలెరోమీటర్ వంటివి), సమీపంలోని సెల్ టవర్‌లు మరియు Wi-Fi యాక్సెస్ పాయింట్‌లు (MAC చిరునామా మరియు సిగ్నల్ బలం వంటివి) గురించి సమాచారాన్ని Googleకు పంపుతుంది. మీ స్థానాన్ని గుర్తించడంలో ఇవన్నీ సహాయపడతాయి. మీరు మీ పరికర సెట్టింగ్‌లను ఉపయోగించి Google స్థాన సేవలను ప్రారంభించవచ్చు. మరింత తెలుసుకోండి

## పబ్లిక్‌గా యాక్సెస్ చేయగల మూలాధారాలు

ఉదాహరణకు, Google భాషా నమూనాలకు శిక్షణ ఇవ్వడం మరియు Google అనువాదం వంటి ఫీచర్‌లను రూపొందించడం కోసం, మేము ఆన్‌లైన్‌లో పబ్లిక్‌గా అందుబాటులో ఉన్న లేదా ఇతర పబ్లిక్ మూలాధారాల నుండి పొందిన సమాచారాన్ని సేకరించవచ్చు.

## దుర్వినియోగం నుండి రక్షించడం

ఉదాహరణకు, మీ ఖాతా రాజీపడినట్లు మేము భావించినట్లయితే మీకు తెలియజేయడంలో భద్రత ప్రమాదాలకు సంబంధించిన సమాచారం మాకు సహాయపడుతుంది (ఈ సందర్భంలో, మీ ఖాతాని రక్షించడానికి అవసరమైన దశలను మేము మీకు తెలియజేస్తాము).

## వారి తరపున వ్యాపార ప్రకటనలు మరియు పరిశోధన సేవలు

ఉదాహరణకు, ప్రకటనకర్తలు తమ విశ్వసనీయత కార్డ్ ప్రోగ్రామ్‌ల నుండి డేటాని అప్‌లోడ్ చేయవచ్చు, తద్వారా తమ ప్రకటన ప్రచారాల పనితీరుని వారు మెరుగ్గా అర్థం చేసుకోగలరు. వ్యక్తులను వ్యక్తిగతంగా గుర్తించడానికి వీలు లేని విధంగా మేము ఏకీకృత నివేదికలను మాత్రమే ప్రకటనకర్తలకు అందిస్తాము.

## మా సేవలను బట్వాడా చేయడం

మా సేవలను బట్వాడా చేయడం కోసం మేము మీ సమాచారాన్ని ఉపయోగించడానికి ఇవి ఉదాహరణలు:

- YouTube వీడియోని లోడ్ చేయడం వంటి మీరు అభ్యర్థించిన డేటాని మీకు పంపడం కోసం మీ పరికరానికి కేటాయించబడిన IP చిరునామాని మేము ఉపయోగిస్తాము

- మీ Google ఖాతాని యాక్సెస్ చేయడానికి ప్రమాణీకరణ ఉన్న వ్యక్తి మీరేనని గుర్తించడంలో సహాయపడటం కోసం, మీ పరికరంలో కుక్కీలలో నిల్వ చేసిన విశిష్ఠ ఐడెంటిఫైయర్‌లను మేము ఉపయోగిస్తాము.
- మీరు షేర్ చేయగల ఆల్బమ్‌లు, యానిమేషన్‌లు మరియు ఇతర రూపకల్పనలను సృష్టించడంలో సహాయపడటం కోసం మీరు Google ఫోటోలకు అప్‌లోడ్ చేసిన ఫోటోలు మరియు వీడియోలు ఉపయోగించబడతాయి. మరింత తెలుసుకోండి
- మీ Gmailలో కనిపించే "చెక్-ఇన్" బటన్‌ని సృష్టించడం కోసం మీరు అందుకునే విమాన నిర్ధారణ ఇమెయిల్ ఉపయోగించబడవచ్చు

## మా సేవలు ఆశించిన విధంగానే పని చేస్తున్నట్లు నిర్ధారించుకోవడం

ఉదాహరణకు, సమస్యలను గుర్తించడం కోసం మేము నిరంతరం మా సేవలను పర్యవేక్షిస్తుంటాము. మేము కనుక నిర్దిష్ట ఫీచర్‌లో సమస్యను కనుగొన్నట్లయితే, సమస్యలను త్వరగా పరిష్కరించడంలో మేము సమస్య ప్రారంభం కావడం కంటే ముందు సేకరించిన కార్యకలాప సమాచారం మాకు సహాయపడుతుంది.

## మెరుగుదలలు చేయడం

ఉదాహరణకు, మా సేవలతో వ్యక్తులు ఎలా పరస్పర చర్య చేస్తున్నారో విశ్లేషించడం కోసం మేము కుక్కీలను ఉపయోగిస్తాము. ఆ విశ్లేషణ ఆధారంగా మేము మెరుగైన ఉత్పత్తులను రూపొందించగలము. ఉదాహరణకు, నిర్దిష్ట కార్యాన్ని పూర్తి చేయడానికి వ్యక్తులకు చాలా ఎక్కువ సమయం పట్టడం లేదా అన్ని దశలను పూర్తి చేయడంలో వారికి సమస్య ఉండటం వంటివి కనుగొనడంలో ఇది మాకు సహాయపడుతుంది. ఆపై, మేము ఆ ఫీచర్‌ను రీడిజైన్ చేయవచ్చు మరియు అందరికీ అనువుగా ఉత్పత్తిని మెరుగుపరచవచ్చు.

## అనుకూలీకరించబడిన శోధన ఫలితాలు

ఉదాహరణకు, మీరు మీ Google ఖాతాకు సైన్ ఇన్ చేసినప్పుడు మరియు వెబ్ & యాప్ కార్యకలాపం నియంత్రణను ప్రారంభించినప్పుడు, మీకు మీ మునుపటి శోధనలు మరియు ఇతర Google సేవల నుండి కార్యకలాపం ఆధారంగా మరింత సంబంధితమైన శోధన ఫలితాలను పొందవచ్చు. మీరు ఇక్కడ మరింత తెలుసుకోవచ్చు. మీరు సైన్ అవుట్ చేసినప్పుడు కూడా మీరు అనుకూలీకరించబడిన శోధన ఫలితాలను పొందవచ్చు. మీరు ఈ స్థాయిలో శోధన అనుకూలీకరణ వద్దనుకుంటే, మీరు ప్రైవేట్‌గా వెతకవచ్చు మరియు బ్రౌజ్ చేయవచ్చు లేదా సైన్ అవుట్ చేసినప్పుడు శోధన వ్యక్తిగతీకరణను ఆఫ్ చేయవచ్చు.

## వ్యక్తిగతీకరించిన ప్రకటనలు

మీరు ప్రకటనకర్త నుండి సమాచారం ఆధారంగా వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలను కూడా చూడవచ్చు. మీరు ప్రకటనకర్త వెబ్‌సైట్‌లో కొనుగోలు చేసినప్పుడు, ఉదాహరణకు, వారు మీకు ప్రకటనలను చూపడం కోసం ఆ సందర్శన సమాచారాన్ని ఉపయోగించవచ్చు. మరింత తెలుసుకోండి

## సున్నితమైన వర్గాలు

మీకు వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలను చూపే సమయంలో, మీ కార్యకలాపం ఆధారంగా మీకు ఆసక్తికరంగా అనిపించవచ్చు అని మేము భావించిన అంశాలను ఉపయోగిస్తాము. ఉదాహరణకు, మీరు "వంటలు మరియు వంటకాలు" లేదా "విమానయానం" వంటి ప్రకటనలను చూడవచ్చు. జాతి, మతం, లైంగిక గుర్తింపు లేదా ఆరోగ్యం వంటి సున్నితమైన అంశాలను ఉపయోగించము లేదా వీటి ఆధారంగా వ్యక్తిగతీకరించబడిన ప్రకటనలను చూపము. మా సేవలను ఉపయోగించే ప్రకటనకర్తల నుండి కూడా మేము ఇదే ఆశిస్తాము.

## సమాచారాన్ని లింక్ చేయవచ్చు

Google Analytics మొదటి-పక్ష కుక్కీలపై ఆధారపడుతుంది, అంటే కుక్కీలను Google Analytics కస్టమర్ సెట్ చేస్తారు. మా సిస్టమ్‌లను ఉపయోగించి, Google Analytics ద్వారా రూపొందించబడిన డేటాని కస్టమర్ ద్వారా మరియు Google ద్వారా ఇతర వెబ్‌సైట్‌లకు సందర్శనలకు సంబంధించిన మూడవ పక్ష కుక్కీలతో అనుబంధించవచ్చు. ఉదాహరణకు, ఒక ప్రకటనకర్త మరింత సంబంధిత ప్రకటనలను సృష్టించడం లేదా తమ ట్రాఫిక్‌ని మరింత విశ్లేషించడం కోసం తమ Google Analytics డేటాని ఉపయోగించవచ్చు. మరింత తెలుసుకోండి

## భద్రత మరియు విశ్వసనీయత

మా సేవలలో భద్రత మరియు విశ్వసనీయతను ఉండటానికి సహాయపడటం కోసం మీ సమాచారాన్ని మేము ఉపయోగించే పద్ధతులకు సంబంధించి దిగువ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి:

- ఆటోమేటిక్ దుర్వినియోగం నుండి రక్షించడం కోసం IP చిరునామాల సేకరణ మరియు విశ్లేషణ. ఈ దుర్వినియోగం పలు రూపాల్లో జరుగుతుంది, ఉదాహరణకు Gmail వినియోగదారులకు స్పామ్ పంపడం, ప్రకటనలపై మోసపూరితంగా క్లిక్‌లు చేయడం ద్వారా ప్రకటనకర్తల నుండి డబ్బు దోచుకోవడం లేదా సేవ పంపిణీని తిరస్కరించేలా (DDoS) దాడి ప్రారంభించడం ద్వారా కంటెంట్‌ను సెన్సార్ చేయడం వంటివి.

- మీ ప్రమేయం లేకుండా ఇతరులు ఎవరైనా మీ ఇమెయిల్‌ని యాక్సెస్ చేసారా లేదా మరియు చేసినట్లయితే, ఎప్పుడు చేసారు అన్నది Gmailలోని "చివరి ఖాతా కార్యకలాపం" ఫీచర్‌లో తెలుసుకోవచ్చు. Gmailలోని ఇటీవలి కార్యకలాపం గురించి ఈ ఫీచర్ మీకు సమాచారాన్ని చూపుతుంది, మీ మెయిల్‌ని యాక్సెస్ చేసిన IP చిరునామాలు, అనుబంధిత స్థానం మరియు యాక్సెస్ చేసిన తేదీ మరియు సమయం. మరింత తెలుసుకోండి

## దుర్వినియోగాన్ని గుర్తించడం

మా సిస్టమ్‌లలో మేము స్పామ్, మాల్వేర్, చట్టవ్యతిరేకమైన కంటెంట్ మరియు మా విధానాలను ఉల్లంఘించే ఇతర రకాల దుర్వినియోగాలను గుర్తించినట్లయితే, మేము మీ ఖాతాని నిలిపివేయవచ్చు లేదా మరో రకమైన సముచితమైన చర్యను తీసుకోవచ్చు. కొన్ని సందర్భాలలో, ఉల్లంఘన గురించి మేము అధికారిక సంస్థలకు కూడా నివేదించవచ్చు.

## మేము సేకరించిన సమాచారాన్ని కలపడం

మేము సమాచారాన్ని కలిపే పద్ధతులకు సంబంధించి దిగువ కొన్ని ఉదాహరణలు ఉన్నాయి:

- మీరు మీ Google ఖాతాకు సైన్ ఇన్ చేసినప్పుడు Googleలో వెతికితే, మీరు పబ్లిక్ వెబ్ నుండి శోధన ఫలితాలను చూడవచ్చు, అలాగే Gmail లేదా Google క్యాలెండర్ వంటి ఇతర Google ఉత్పత్తులలో మీరు కలిగిన ఉన్న కంటెంట్ నుండి కూడా సంబంధిత సమాచారాన్ని చూడవచ్చు. మీ రాబోయే విమానాల స్థితి, రెస్టారెంట్ మరియు హోటల్ రిజర్వేషన్‌లు లేదా మీ ఫోటోలు వంటివి ఇందులో ఉంటాయి. మరింత తెలుసుకోండి

- మీరు Gmail ద్వారా ఒకరితో కమ్యూనికేట్ చేసి, వారిని Google పత్రానికి లేదా Google క్యాలెండర్‌లో ఈవెంట్‌కి జోడించాలనుకుంటే, మీరు వారి పేరును టైప్ చేయడం ప్రారంభించినప్పుడు వారి ఇమెయిల్ చిరునామాను స్వీయపూర్తి చేయడం ద్వారా Google దీన్ని సులభతరం చేస్తుంది. ఈ ఫీచర్‌ని ఉపయోగించి సులభంగా మీకు తెలిసిన వ్యక్తులతో అంశాలను షేర్ చేయవచ్చు. మరింత తెలుసుకోండి

- మీ సెట్టింగ్‌ల ఆధారంగా, Google యాప్ మీకు వ్యక్తిగతీకరించబడిన కంటెంట్‌ని చూపడం కోసం ఇతర Google ఉత్పత్తులలో మీరు నిల్వ చేసిన డేటాని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, మీ వెబ్ & యాప్ కార్యకలాపంలో మీరు శోధనలను నిల్వ చేసినట్లయితే, Google యాప్ మీ కార్యకలాపం ఆధారంగా, మీకు వార్తా కథనాలు మరియు క్రీడల స్కోర్‌లు వంటి మీ ఆసక్తులకు సంబంధించిన ఇతర సమాచారాన్ని చూపవచ్చు. మరింత తెలుసుకోండి

- మీరు మీ Google ఖాతాని మీ Google Homeకి లింక్ చేసినట్లయితే, మీరు Google అసిస్టెంట్ ద్వారా మీ సమాచారాన్ని నిర్వహించవచ్చు మరియు పనులను పూర్తి చేయవచ్చు. ఉదాహరణకు, మీరు మీ Google క్యాలెండర్‌కు ఈవెంట్‌లను జోడించవచ్చు లేదా ఆ రోజుకి సంబంధించిన మీ షెడ్యూల్‌ని పొందవచ్చు, మీ రాబోయే విమానం యొక్క స్థితికి సంబంధించిన తాజా విషయాలను అడగవచ్చు లేదా మీ ఫోన్‌కు డ్రైవింగ్ దిశల వంటి సమాచారాన్ని పంపవచ్చు. మరింత తెలుసుకోండి

## ఇతర సైట్‌లు మరియు యాప్‌లలో మీ కార్యకలాపం

మీ ఖాతాని Chromeతో సమకాలీకరించడం లేదా Googleతో భాగస్వామ్యం ఉన్న సైట్‌లు మరియు యాప్‌లలో మీ సందర్శనలు వంటి Google సేవల యొక్క మీ వినియోగం నుండి ఈ కార్యకలాపం లభించవచ్చు. అనేక వెబ్‌సైట్‌లు మరియు యాప్‌లు వాటి కంటెంట్ మరియు సేవలను మెరుగుపరచడానికి Googleతో భాగస్వామ్యం అవుతాయి. ఉదాహరణకు, ఒక వెబ్‌సైట్ మా ప్రకటన సేవలను (AdSense వంటివి) లేదా విశ్లేషణ సాధనాలను (Google Analytics వంటివి) ఉపయోగించవచ్చు లేదా ఇతర కంటెంట్‌ను (YouTubeలోని వీడియోల వంటివి) పొందుపరచవచ్చు. ఈ సేవలు మీ కార్యకలాపానికి సంబంధించిన సమాచారాన్ని Googleతో షేర్ చేయవచ్చు మరియు మీ ఖాతా సెట్టింగ్‌లు మరియు ఉపయోగిస్తున్న ఉత్పత్తులు (ఉదాహరణకు, ఒక భాగస్వామి మా వ్యాపార ప్రకటన సేవలతో పాటు Google Analyticsని ఉపయోగించడం) ఆధారంగా, ఈ డేటా మీ వ్యక్తిగత సమాచారంతో అనుబంధించబడవచ్చు.

మీరు మా భాగస్వామి సైట్‌లు లేదా అనువర్తనాలు ఉపయోగించినప్పుడు Google డేటాను ఎలా ఉపయోగిస్తుందనే దాని గురించి మరింత తెలుసుకోండి.

## Googleతో భాగస్వామ్యం కలిగి ఉండటం

దాదాపు 2 మిలియన్ల కంటే ఎక్కువ Google యేతర వెబ్‌సైట్‌లు మరియు యాప్‌లు ప్రకటనలను చూపడం కోసం Googleతో భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. మరింత తెలుసుకోండి

## నిర్దిష్ట Google సేవలు

ఉదాహరణకు, మీరు Blogger నుండి మీ బ్లాగ్‌ని తొలగించవచ్చు లేదా Google Sites నుండి మీ స్వంత Google సైట్‌ని తొలగించవచ్చు. Play స్టోర్‌లో యాప్‌లు, గేమ్‌లు మరియు ఇతర కంటెంట్‌లో మీరు వ్రాసిన సమీక్షలు కూడా మీరు తొలగించవచ్చు.

## సరిగ్గా పని చేయడం కోసం కుక్కీలపై ఆధారపడటం

ఉదాహరణకు, మీరు ఒకే బ్రౌజర్‌లో అనేక Google డాక్స్ తెరవడంలో సహాయపడే 'lbcs' అనే కుక్కీని మేము ఉపయోగిస్తాము. ఈ కుక్కీని బ్లాక్ చేయడం వల్ల Google డాక్స్ ఆశించిన విధంగా పని చేయకపోవచ్చు. మరింత తెలుసుకోండి

## చట్టపరమైన ప్రక్రియ లేదా అమలు చేయదగ్గ ప్రభుత్వ అభ్యర్థన

ఇతర సాంకేతిక మరియు కమ్యూనికేషన్‌ల కంపెనీల మాదిరిగానే, నిరంతరం వినియోగదారు డేటాను అందజేయాలని కోరుతూ ప్రపంచ నలుమూలల ఉన్న ప్రభుత్వాలు మరియు న్యాయస్థానాల నుండి Google కూడా అభ్యర్థనలను స్వీకరిస్తుంటుంది. మీరు Googleలో నిల్వ చేసే డేటాకి సంబంధించిన గోప్యత మరియు భద్రతకు గౌరవమిస్తూనే ఈ చట్టపరమైన అభ్యర్థనలకు అనుగుణంగా మా మద్దతు అందించబడుతుంది. అభ్యర్థన రకంతో సంబంధం లేకుండా ప్రతిదీ మా న్యాయ బృందం సమీక్షిస్తుంది మరియు ఏదైనా అభ్యర్థన విస్తృత పరిధిలో ఉన్నప్పుడు లేదా సరైన ప్రక్రియను అనుసరించనప్పుడు మేము తరచుగా ప్రతికూల ప్రతిస్పందనను పంపుతుంటాము. మా పారదర్శకత నివేదికలో మరింత తెలుసుకోండి.

## ట్రెండ్‌లను చూపడం

చాలా మంది వ్యక్తులు దేనికోసమైనా వెతకడం ప్రారంభించినప్పుడు, ఇది ఆ సమయంలో నిర్దిష్ట ట్రెండ్‌ల గురించి చాలా ఉపయోగకరమైన సమాచారాన్ని అందించగలదు. Google Trends నిర్దిష్ట సమయ వ్యవధిలో శోధనల యొక్క జనాదరణ స్థాయిని అంచనా వేయడం కోసం Google వెబ్ శోధనల నమూనాలను సేకరిస్తుంది మరియు ఆ ఫలితాలను ఏకీకృత పదాలలో పబ్లిక్‌గా షేర్ చేస్తుంది. మరింత తెలుసుకోండి

## నిర్దిష్ట భాగస్వాములు

ఉదాహరణకు, YouTube సృష్టికర్తలు మరియు ప్రకటనకర్తలు కుక్కీలు లేదా సారూప్య సాంకేతికతలను ఉపయోగించి తమ YouTube వీడియోలు లేదా ప్రకటనలను గురించి తెలుసుకోవడం కోసం అంచనా వేయగల కంపెనీలతో కలిసి పని చేయడానికి మేము అనుమతిస్తాము. ఇందుకు మరొక ఉదాహరణ, మా షాపింగ్ పేజీల్లోని వ్యాపారులు తమ ఉత్పత్తి జాబితాలను చూసిన వేర్వేరు వ్యక్తుల సంఖ్యను తెలుసుకోవడం కోసం కుక్కీలను ఉపయోగిస్తారు. ఈ భాగస్వాముల గురించి మరియు వారు మీ సమాచారాన్ని ఉపయోగించే పద్ధతి గురించి మరింత తెలుసుకోండి.

## ప్రపంచవ్యాప్తంగా సర్వర్‌లు ఉండటం

ఉదాహరణకు, మా ఉత్పత్తులను నిరంతరం వినియోగదారులకు అందుబాటులో ఉంచడం కోసం మేము ప్రపంచవ్యాప్తంగా ఉన్న డేటా కేంద్రాలను నిర్వహిస్తాము.

## మూడవ పక్షాలు

ఉదాహరణకు, హక్కుదారుల యొక్క కంటెంట్ మా సేవలలో ఎలా ఉపయోగించబడిందో వారికి తెలియజేయడం కోసం మేము వినియోగ గణాంకాలను నివేదించడానికి మేము మీ సమాచారాన్ని ప్రాసెస్ చేస్తాము. వ్యక్తులు మీ పేరు కోసం వెతికినప్పుడు కూడా మేము మీ సమాచారాన్ని ప్రాసెస్ చేస్తాము మరియు మీ గురించి సమాచారాన్ని పబ్లిక్‌గా అందుబాటులో ఉంచిన సైట్‌ల కోసం శోధన ఫలితాలను ప్రదర్శిస్తాము.

## సముచితమైన రక్షణ ఛత్రాలు

ఉదాహరణకు, మేము డేటాని అనామకం చేయడం లేదా ఎన్‌క్రిప్ట్ చేయడం ద్వారా అది మీకు సంబంధించిన ఇతర సమాచారంతో లింక్ కాకుండా జాగ్రత్త వహిస్తాము. మరింత తెలుసుకోండి

## నిర్ధారించుకోవడం మరియు మెరుగుపరచుకోవడం

ఉదాహరణకు, మా ప్రకటనల పనితీరుని మెరుగుపరచుకోవడం కోసం వ్యక్తులు వ్యాపార ప్రకటనలతో ఎలా పరస్పర చర్య చేస్తున్నారో మేము విశ్లేషిస్తాము.

## మా సేవలను అనుకూలీకరించడం

ఉదాహరణకు, మీ దేశానికి ప్రత్యేకమైన ఈవెంట్‌ని వేడుకలా జరపుకోవడం కోసం మేము శోధన హోమ్ పేజీలో Google డూడుల్‌ని ప్రదర్శించవచ్చు.

## అనుబంధ సంస్థలు

EUలో వినియోగదారు సేవలను అందించే కింది కంపెనీలతో సహా Google కంపెనీల సమూహానికి చెందిన ఒక ఎంటిటీని అనుబంధ సంస్థ అని అంటారు: Google Commerce Ltd, Google Payment Corp మరియు Google Dialer Inc. EUలో వ్యాపార సేవలను అందించే కంపెనీలు గురించి మరింత తెలుసుకోండి.

## అల్గారిథమ్

సమస్యలను పరిష్కరించే చర్యలను అమలు చేయడంలో భాగంగా కంప్యూటర్ ఉపయోగించే ఒక ప్రక్రియ లేదా కొన్ని నియమాలు.

## అనువర్తన డేటా కాష్

అనువర్తన డేటా కాష్ అనేది పరికరంలోని డేటా నిక్షేప స్థానం. ఇది చేయగలిగేది, ఉదాహరణకు, ఇంటర్నెట్ కనెక్షన్ లేకపోయినా వెబ్ అనువర్తనం అమలు అయ్యేలా అనుమతించడం మరియు కంటెంట్‌ను వేగంగా లోడ్ చేయడాన్ని ప్రారంభించడం ద్వారా అనువర్తనం యొక్క పనితీరును మెరుగుపరచడం.

## బ్రౌజర్ వెబ్ నిల్వ

బ్రౌజర్ వెబ్ నిల్వ పరికరంలోని బ్రౌజర్‌లో డేటాను నిల్వ చేయడానికి వెబ్‌సైట్‌లను అనుమతిస్తుంది. "స్థానిక నిల్వ" మోడ్‌ని ఉపయోగించినప్పుడు, ఇది సెషన్‌ల అంతటా డేటాని నిల్వ చేయడానికి అనుమతిస్తుంది. తద్వారా బ్రౌజర్‌ని మూసివేసినా మరియు తిరిగి తెరిచినా కూడా డేటాని తిరిగి పొందడం సాధ్యం చేస్తుంది. వెబ్ నిల్వ సదుపాయం కల్పించే ఒక సాంకేతికత HTML 5.

## కుక్కీలు మరియు సారూప్య సాంకేతికతలు

కుక్కీ అనేది మీరు ఒక వెబ్‌సైట్‌ని సందర్శించినప్పుడు మీ కంప్యూటర్‌కు పంపబడే అక్షరాల వాక్యాన్ని కలిగి ఉన్న ఒక చిన్న ఫైల్. మీరు సైట్‌ని మళ్లీ సందర్శించినప్పుడు, మీ బ్రౌజర్‌ని గుర్తించడానికి ఆ సైట్‌ని కుక్కీ అనుమతిస్తుంది. కుక్కీలు వినియోగదారు ప్రాధాన్యతలను మరియు ఇతర సమాచారాన్ని నిల్వ చేయవచ్చు. అన్ని కుక్కీలను తిరస్కరించే విధంగా లేదా కుక్కీ పంపబడుతున్నప్పుడు సూచించే విధంగా మీరు మీ బ్రౌజర్‌ని కాన్ఫిగర్ చేయవచ్చు. ఏదేమైనప్పటికీ, కుక్కీలు లేకుంటే కొన్ని వెబ్‌సైట్ ఫీచర్‌లు లేదా సేవలు సరిగ్గా పని చేయకపోవచ్చు. మీరు మా భాగస్వామి సైట్‌లు లేదా యాప్‌లను ఉపయోగించినప్పుడు, కుక్కీలను Google ఎలా ఉపయోగిస్తుంది మరియు కుక్కీలతో సహా డేటాను Google ఎలా ఉపయోగిస్తుంది అనే వాటి గురించి మరింత తెలుసుకోండి.

## పరికరం

పరికరం అంటే Google సేవలను యాక్సెస్ చేయడానికి ఉపయోగించే కంప్యూటర్. ఉదాహరణకు, డెస్క్‌టాప్ కంప్యూటర్‌లు, టాబ్లెట్‌లు, స్మార్ట్ స్పీకర్‌లు మరియు స్మార్ట్‌ఫోన్‌లు వంటి అన్ని పరికరాలు పరిగణనలోకి తీసుకోబడతాయి.

## వ్యక్తిగతంగా గుర్తించలేని సమాచారం

ఇది వినియోగదారుల గురించి రికార్డ్ చేయబడే సమాచారం, కనుక ఇది వ్యక్తిగతంగా గుర్తించగలిగిన వినియోగదారుని ప్రతిబింబించదు లేదా సూచించదు.

## IP చిరునామా

ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయిన ప్రతి పరికరానికి ఇంటర్నెట్ ప్రోటోకాల్ (IP) చిరునామా అని పిలిచే ఒక సంఖ్య కేటాయించబడుతుంది. సాధారణంగా ఈ సంఖ్యలు భౌగోళిక బ్లాక్‌ల్లో కేటాయించబడతాయి. IP చిరునామాను తరచూ పరికరం ఇంటర్నెట్‌కు ఏ స్థానం నుండి కనెక్ట్ అవుతుందో తెలుసుకోవడానికి ఉపయోగిస్తారు.

## పిక్సెల్ ట్యాగ్

వెబ్‌సైట్ యొక్క వీక్షణలు లేదా ఇమెయిల్ ఎప్పుడు తెరవబడింది వంటి నిర్దిష్ట కార్యకలాపాన్ని ట్రాక్ చేయడం కోసం వెబ్‌సైట్‌లో లేదా ఇమెయిల్ యొక్క ప్రధాన భాగంలో ఉంచబడే ఒక రకమైన సాంకేతికతను పిక్సెల్ ట్యాగ్ అని అంటారు. తరచుగా పిక్సెల్ ట్యాగ్‌లు మరియు కుక్కీలు కలిపి ఉపయోగించబడుతుంటాయి.

## వ్యక్తిగత సమాచారం

ఇది మిమ్మల్ని వ్యక్తిగతంగా గుర్తించగలిగేలా మీరు మాకు అందించే సమాచారం, ఉదాహరణకు మీ పేరు, ఇమెయిల్ చిరునామా లేదా బిల్లింగ్ సమాచారం లేదా Google ద్వారా అటువంటి సమాచారానికి సహేతుకంగా లింక్ చేయగల ఇతర డేటా, మేము మీ Google ఖాతాతో అనుబంధించే సమాచారం వంటిది.

## సున్నితమైన వ్యక్తిగత సమాచారం

ఇది గోప్యనీయమైన వైద్యపరమైన వాస్తవాలకు, జాతి లేదా నిర్దిష్ట జాతికి సంబంధించిన వాస్తవాలకు, రాజకీయ లేదా ప్రాంతీయ నమ్మకాలకు లేదా లైంగికత వంటి అంశాలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారం యొక్క ప్రత్యేకమైన వర్గం.

## సర్వర్ లాగ్‌లు

అనేక వెబ్‌సైట్‌లలో, మీరు మా సైట్‌లను సందర్శించినప్పుడు అభ్యర్థించిన పేజీలను మా సర్వర్‌లు స్వయంచాలకంగా నమోదు చేస్తాయి. మీ బ్రౌజర్‌ని ప్రత్యేకంగా గుర్తించే మీ వెబ్ అభ్యర్థన, ఇంటర్నెట్ ప్రోటోకాల్ చిరునామా, బ్రౌజర్ రకం, బ్రౌజర్ భాష, మీ అభ్యర్థన యొక్క తేదీ మరియు సమయం లేదా మరిన్ని కుక్కీలను ఈ "సర్వర్ లాగ్‌లు" సాధారణంగా చేర్చుతాయి.

"కార్లు" కోసం చేసిన శోధన యొక్క సాధారణ లాగ్ నమోదు ఇలా కనిపిస్తుంది:

```
123.45.67.89 - 25/Mar/2003 10:15:32 -
http://www.google.com/search?q=cars -
Firefox 1.0.7; Windows NT 5.1 -
740674ce2123e969
```

- `123.45.67.89` వినియోగదారు ISP ద్వారా వినియోగదారుకి కేటాయించబడే ఇంటర్నెట్ ప్రోటోకాల్ చిరునామా. వినియోగదారు సేవ ఆధారంగా, వినియోగదారు ఇంటర్నెట్‌కి కనెక్ట్ అయిన ప్రతిసారీ వారి సేవ ప్రదాత విభిన్న చిరునామాని కేటాయించవచ్చు.
- `25/Mar/2003 10:15:32` ప్రశ్న యొక్క తేదీ మరియు సమయం.
- `http://www.google.com/search?q=cars` శోధన ప్రశ్నతో పాటు అభ్యర్థించబడిన URL.
- `Firefox 1.0.7; Windows NT 5.1` ఉపయోగించబడుతున్న బ్రౌజర్ మరియు ఆపరేటింగ్ సిస్టమ్.
- `740674ce2123a969` ఈ నిర్దిష్ట కంప్యూటర్ మొదటిసారిగా Googleని సందర్శించినప్పుడు దీనికి కేటాయించబడిన విశిష్ఠ కుక్కీ ID. (కుక్కీలను వినియోగదారులు తొలగించవచ్చు. వినియోగదారు కనుక వారు చివరిసారిగా Googleని సందర్శించిన తర్వాత కంప్యూటర్ నుండి కుక్కీని తొలగిస్తే, వారు తదుపరిసారి ఆ నిర్దిష్ట పరికరం నుండి Googleని సందర్శించినప్పుడు వారి పరికరానికి కేటాయించబడేది విశిష్ఠ కుక్కీ ID అవుతుంది).

## విశిష్ఠ ఐడెంటిఫైయర్‌లు

విశిష్ఠ ఐడెంటిఫైయర్ అనేది బ్రౌజర్, యాప్ లేదా పరికరాన్ని విశిష్ఠంగా గుర్తించడానికి ఉపయోగించగల ఒక అక్షరాల వాక్యం. ఎంత వరకు చెల్లుబాటు అవుతాయి, వినియోగదారులు వాటిని రీసెట్ చేయవచ్చా లేదా మరియు వాటిని ఎలా యాక్సెస్ చేయవచ్చు అన్న వాటి ఆధారంగా ఐడెంటిఫైయర్‌లు రకరకాలుగా ఉంటాయి.

భద్రత మరియు మోసం గుర్తింపు, మీ ఇమెయిల్ ఇన్‌బాక్స్ వంటి సమకాలీకరణ సేవలు, మీ ప్రాధాన్యతలను గుర్తుంచుకోవడం మరియు వ్యక్తిగతీకరించబడిన వ్యాపార ప్రకటనను అందించడంతో పాటు అనేక రకాల అవసరాల కోసం విశిష్ఠ ఐడెంటిఫైయర్‌లు ఉపయోగించబడతాయి. ఉదాహరణకు, సైట్‌లు మీ బ్రౌజర్‌లోని కంటెంట్‌ని మీ ప్రాధాన్య భాషలో ప్రదర్శించడంలో కుక్కీలలో నిల్వ చేయబడిన విశిష్ఠ ఐడెంటిఫైయర్‌లు సహాయపడతాయి. అన్ని కుక్కీలను తిరస్కరించే విధంగా లేదా కుక్కీ పంపబడుతున్నప్పుడు సూచించే విధంగా మీరు మీ బ్రౌజర్‌ని కాన్ఫిగర్ చేయవచ్చు. కుక్కీలను Google ఎలా ఉపయోగిస్తుంది అన్నది మరింత తెలుసుకోండి.

బ్రౌజర్‌లు కాకుండా ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో, నిర్దిష్ట పరికరాన్ని లేదా ఆ పరికరంలోని యాప్‌ని గుర్తించడం కోసం విశిష్ట ఐడెంటిఫైయర్‌లు ఉపయోగించబడతాయి. ఉదాహరణకు, Android పరికరాలలో సంబంధిత వ్యాపార ప్రకటనలను అందించడం కోసం వ్యాపార ప్రకటన ID వంటి విశిష్ట ఐడెంటిఫైయర్ ఉపయోగించబడుతుంది మరియు దీనిని మీ పరికర సెట్టింగ్‌లలో నిర్వహించవచ్చు. మొబైల్ ఫోన్ యొక్క IMEI-సంఖ్య వంటి విశిష్ట ఐడెంటిఫైయర్‌లను ఆ పరికర తయారీదారు కూడా వాటిలో చేర్చవచ్చు (కొన్నిసార్లు సార్వజనీనంగా విశిష్ట ID లేదా UUID అంటారు). ఉదాహరణకు, మీ పరికరం కోసం మా సేవను అనుకూలీకరించడం లేదా మా సేవలకు సంబంధించిన పరికర సమస్యలను విశ్లేషించడంలో పరికర విశిష్ట ఐడెంటిఫైయర్ ఉపయోగించబడుతుంది.